నవతెలంగాణ
నమ్మిన తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
శుక్రవారం | డిసెంబర్ 20, 2024 | www.navatelangana.com

అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం

నవతెలంగాణ-కాసిపేట

మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి పూలమాలలు వేశారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను పార్లమెంటు సాక్షిగా అవమానపరిచినట్లు మాట్లాడిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆయనను మంత్రి పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు దాగం మల్లేష్, లంక లక్ష్మణ్, అగ్గి సత్తయ్య, అక్కపల్లి బుగ్గరాజు, రత్నం రాజన్న, గోదారుల రాయలింగు, బండారి సత్తయ్య, సుధాకర్, సుమన్, దుర్గం భూమయ్య పాల్గొన్నారు.



కనీసం 50 శాతం నగదు చెల్లించని వారిపై కేసు నమోదు

నవతెలంగాణ-నస్పూర్

2022-23 సంవత్సరం రబీ సీజన్‌కు సంబంధించి వేలంలో ధాన్యం కోటాను దక్కించుకున్న రైస్ మిల్లర్లు కనీసం 50 శాతం నగదు చెల్లించని వారిపై కలెక్టర్ ఆదేశాల మేరకు కేసులు నమోదు చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2022-23 సంవత్సరం రబీ సీజన్‌లో జిల్లాలోని రైస్ మిల్లర్లు 63 వేల144 మెట్రిక్ టన్నుల ధాన్యానికి వేలం పాడుకోవడం జరిగిందని, ఈ నెల 18 వరకు 16 శాతంతో 10 వేల 268 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే అందించడం జరిగిందని తెలిపారు. ఇంకా 52 వేల 876 మెట్రిక్ టన్నులు బకాయి ఉన్నారని, లక్ష్య సాధనలో నిర్లక్ష్యం వహిస్తున్న 23 రైస్ మిల్లర్లు వేలం సంబంధిత నగదు, నిర్దేశిత లక్ష్యం కనీసం 50 శాతం పూర్తి చేయని పక్షంలో డిసెంబర్ 21 శనివారం సంబంధిత మిల్లర్లు, పూచికత్తు ఉన్న వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా నుండి 2022-23 రబీకి సంబంధించి 103 కోట్ల రూపాయల విలువ గల ధాన్యం బకాయి ఉన్నారని, ఈ విషయంపై తక్షణమే స్పందించని పక్షంలో నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ఇంద్లల సర్వేలో ఇక్కట్లు..!

- సర్వర్ సమస్యలు.. సిగ్నల్స్ అందకపోవడం
- లబ్ధిదారులు ఇంటి వద్ద లేకపోవడంతోనూ ఇబ్బందులు
- యాప్‌లో నమోదుకు అనేక అవాంతరాలు
- నెమ్మదిగా సాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే
- గడువులోపు పూర్తికావడం కష్టమే

ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఇక్కట్లు ఎదురవుతున్నాయి. ఇంటి కోసం దరఖాస్తులు చేసిన లబ్ధిదారుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదులో జాప్యం జరుగుతోంది. ప్రభుత్వం రూపొందించిన ఇందిరమ్మ ఇండ్ల యాప్‌లో తలెత్తుతున్న సర్వర్ సమస్యలు, సిగ్నల్స్ అందకపోవడం తదితర కారణాలతో ఈ సర్వేకు అవాంతరాలు ఎదురవుతున్నాయి. ఈ నెల 30లోపు పూర్తిచేయాలని ప్రభుత్వం గడువు విధించినా.. ప్రస్తుత పరిస్థితిని చూస్తే మాత్రం గడువులోపు ఈ ప్రక్రియ పూర్తికావడం కష్టమేననే అభిప్రాయం వ్యక్తమవుతోంది. రోజు కనీసం 20 నుంచి 40ఇండ్ల వరకు సర్వే పూర్తిచేయాల్సి ఉండగా.. ఇందులో కనీసం సగం కూడా పూర్తికావడం లేదని తెలుస్తోంది. సర్వర్ సమస్యలకు తోడు లబ్దిదారులు ఇంటి వద్ద లేకపోవడమూ సర్వే జాప్యానికి మరో కారణంగా కనిపిస్తోంది. ఫలితంగా గడువులోపు పూర్తికావడం గగనంగా మరుతోంది.

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి అర్హుల గుర్తింపు ప్రక్రియ చేపడుతోంది. ఇందులో భాగంగా తొలుత ఇండ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల వివరాలన్నింటినీ ఇందిరమ్మ ఇండ్ల యాప్‌లో నమోదు చేస్తోంది. ఉమ్మడి జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల కోసం 7,57,807మంది దరఖాస్తులు చేసుకోగా.. ఆదిలాబాద్ జిల్లాలో 199803మంది, నిర్మల్ జిల్లాలో 193647మంది, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో 154141మంది, మంచిర్యాల జిల్లాలో 210216మంది దరఖాస్తులు చేసుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం తొలి విడతలో నియోజకవర్గానికి 3500ఇండ్ల చొప్పున కేటాయించగా.. ఉమ్మడి జిల్లాలో 35వేల మందికి ఇండ్లు మంజూరు కానున్నాయి. ప్రస్తుతం వీరి దరఖాస్తున్నింటినీ ప్రభుత్వం ఇది వరకే యాప్‌లో పొందుపర్చగా.. ప్రస్తుతం వీటి ఆధారంగా లబ్దిదారుల గుర్తింపు ప్రక్రియ చేపడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ కార్యదర్శులు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ సిబ్బంది ఈ క్రతువులో పాల్గొంటున్నారు. లబ్దిదారుల సంబంధించి ఇంటి రసీదు, ఆధార్ తదితర వివరాలను అడిగి తీసుకోవడంతో పాటు ఇంటి వద్ద లేదంటే ఖాళీ స్థలం వద్ద లబ్దిదారుల ఫోటోలు తీసి మొబైల్ యాప్ ద్వారా ఎప్పటికప్పుడు నమోదు చేస్తున్నారు. ఇలా గ్రామాలు, పట్టణాల్లో లబ్దిదారుల వివరాలన్నింటినీ అందులో పొందుపరుస్తున్నారు. వీటి ఆధారంగా చివరకు అర్హులైన వారిని ఎంపిక చేసే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

సర్వేకు అవాంతరాలెన్నో..?

ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక కోసం చేపడుతున్న మొబైల్ యాప్ ప్రక్రియకు వివిధ అవాంతరాలు ఎదురవుతున్నాయి. ఈ ప్రక్రియ ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాలు, పట్టణాల్లో కొనసాగుతుండటంతో పలుమార్లు సర్వర్ సమస్యలు తలెత్తుతున్నాయి. మరోపక్క కొన్ని గ్రామాల్లో సిగ్నల్ సమస్యలు వస్తున్నాయి. సర్వర్ చాలా నెమ్మదిగా వస్తుండటంతో తీవ్ర జాప్యం జరుగుతోంది. వీటికి తోడు కొంత మంది లబ్దిదారులు ఇంటి వద్ద లేకపోవడం.. ఉదయాన్నే పొలానికి వెళ్తుండటంతో సర్వే అధికారులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. మరికొందరి వద్ద ఇంటి పన్నుకు సంబంధించి రసీదులు కూడా అందుబాటులో లేకపోవడంతో నమోదులో అవరోధాలు ఎదురవుతున్నాయి. రోజు కనీసం 40ఇండ్ల వరకు పూర్తిచేయాల్సి ఉండగా.. సర్వర్, సిగ్నల్ సమస్యల కారణంగా ఒక్కో ఇంటి వద్ద అరగంటకు పైగానే సమయం పడుతోందని పలువురు పంచాయతీ కార్యదర్శులు చెబుతున్నారు. కొన్ని చోట్ల రోజుకు కేవలం 10ఇండ్లు మాత్రమే పూర్తవుతున్నాయని అంటున్నారు. మరోపక్క కొన్ని గ్రామాల్లో సర్వే సిబ్బందికి పూర్తిస్థాయిలో యాప్‌లో నమోదుపై అవగాహన లేని కారణంగానూ జాప్యం జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇలాంటి సమస్యల కారణంగా ఈ నెల 30వ తేదీ వరకు ఈ సర్వే పూర్తవుతుందా అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. ఉన్నతాధికారులు, సంబంధిత శాఖల అధికారులు రోజువారీగా పర్యవేక్షణ చేపడుతూ సర్వేలో వేగం పెంచే ప్రయత్నం చేస్తున్నారు. కానీ క్షేత్రస్థాయిలో తలెత్తుతున్న సమస్యలను పరిష్కరిస్తే మరింత ప్రయోజనకరంగా మారుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.



సర్వేను పర్యవేక్షిస్తున్న ఆదిలాబాద్ కలెక్టర్

సమస్యలు పరిష్కరించాలి : లంక రాఘవులు, సీపీఐ(ఎం) ఆదిలాబాద్ ఏరియా కమిటీ కార్యదర్శి



ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల వివరాలను నమోదు చేసేందుకు చేపడుతున్న మొబైల్‌య యాప్ సర్వేలో తలెత్తుతున్న సమస్యలు పరిష్కరించాలి. సర్వర్ సమస్యలతో పాటు ఇతరాత్ర వాటిని పరిష్కరించి లబ్దిదారులకు భరోసా కల్పించాలి. అర్హులైన ఎంపిక చేసి త్వరగా ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించాలి.

ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పక్కాగా నిర్వహించాలి

నిర్మల్: ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని భాగ్యనగర్‌లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను పరిశీలించారు. సర్వేయర్లు దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి వివరాలు సేకరిస్తున్న తీరును పరిశీలించారు. మొబైల్ యాప్‌లో నమోదు చేసిన వివరాలు దరఖాస్తుదారుల వాస్తవ వివరాలతో సరిపోయాయా లేదా అన్నది గమనించి, అధికారులకు పలు సూచనలు చేశారు. సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని, దరఖాస్తుదారుల స్థితిగతులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలిస్తూ, పూర్తి సమాచారాన్ని సేకరించి మొబైల్ యాప్‌లో పొందుపరచాలని తెలిపారు. దరఖాస్తుదారులు ప్రస్తుతం నివసిస్తున్న ఇంటి ఫొటోతో పాటు వారి ఫొటోను, సొంత ఇల్లు అయితే నిర్ధారిత డాక్యుమెంట్లు కానీ, ఇంటి పన్ను చెల్లించిన రశీదులను యాప్‌లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు. సొంత ఇల్లు నిర్మించుకునేందుకు దరఖాస్తుదారు చూపిన స్థలం, దాని డాక్యుమెంట్లను యాప్‌లో పొందుపర్చాలని సూచించారు. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా ఈ నెలాఖరులోగా సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, తహసీల్దార్ రాజు పాల్గొన్నారు.

క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో రాణించాలి

మంచిర్యాల: సీఎం కప్-2024 పోటీలలో భాగంగా కొనసాగుతున్న జిల్లా స్థాయి క్రీడా పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు ఆ పోటీలలో రాణించాలని కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో కొనసాగుతున్న జిల్లా స్థాయి క్రీడా పోటీలను జిల్లా యువజన క్రీడాభివృద్ధి అధికారి కీర్తి రాజ్‌వీర్, షెడ్యూల్డ్ కులాల కార్పొరేషన్ ఈడీ దుర్గాప్రసాద్, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరితో కలిసి హాజరై క్రీడాకారులతో చదరంగం పోటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సీఎం కప్-2024 పోటీలను జిల్లాలో విజయవంతం చేసే దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. క్రీడా పోటీల నిర్వహణ కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని, జిల్లా స్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఈ నెల 27 నుండి జనవరి 2, 2025 వరకు రాష్ట్ర స్థాయిలో జరగనున్న పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని, జిల్లా క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. క్రీడలతో ఆరోగ్యంగా ఉండడంతో పాటు విద్య ఉపాధి రంగాలలో రాణించేందుకు ఏకాగ్రత పెంపొందుతుందన్నారు. జీవితంలో ఎంచుకున్న ఉన్నత స్థానానికి ఎదిగేందుకు దోహదపడుతుందని తెలిపారు. క్రీడాకారులు గెలుపు, ఓటములను సమానంగా తీసుకుని క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ట్రైనర్‌లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

పిల్లలు ఆరోగ్యంగా ఉంటేనే దేశ భవిత భద్రం



జైపూర్ : నేటి బాలలు ఆరోగ్యంగా ఉంటే రేపటి దేశ భవిత భద్రంగా ఉంటుందని ఎస్టీపీపీఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ రాజశేఖర్‌రావు అన్నారు. ఎస్టీపీపీ డిస్పెన్సరీలో గురువారం ఏర్పాటు చేసిన వెల్ బేబీ షోలో ముఖ్య అతిథిగా మాట్లాడారు. పిల్లల ఆరోగ్యాన్ని బాధ్యతగా కొనసాగించాలన్నారు. వెల్ బేబీ షోలో పాల్గొన్న చిన్నారులకు బేబీ కింగ్, బేబీ క్వీన్, ప్రిన్స్-1, ప్రిన్స్-2, ప్రిన్సెస్-1, ప్రిన్సెస్-2 క్యాటగిరీలలో పోటీలు నిర్వహించారు. పిల్లల ఎత్తు, బరువు, వ్యాక్సినేషన్ రిపోర్టు, ఐడెంటిఫికేషన్ ఆఫ్ టాయిస్ పరీక్షలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన పిల్లలకు సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో బహుమతులు ప్రదానం చేయనున్నామని తెలిపారు. కార్యక్రమంలో ప్లాంట్ జీఎం పీసీఎస్ శ్రీనివాసులు, చీఫ్ ఆఫ్ ఓఅండ్ఎం జేఎస్ సింగ్, ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి సత్యనారాయణ, సీఎంఓఏఐ బ్రాంచ్ అధ్యక్షులు సముద్రాల శ్రీనివాస్, డాక్టర్ రవీందర్, డాక్టర్ లోకనాథ్‌రెడ్డి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఠాకూర్ మోహన్‌సింగ్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

జైపూర్ : ఇందిరమ్మ ఇండ్ల సర్వేను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మండల కేంద్రంతో పాటు వెంకట్రావ్‌పల్లిలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇండ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం నీడ కల్పించాలన్న ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తులు చేసుకున్న వారి వివరాలు ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇండ్ల యాప్‌లో పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని సర్వే సిబ్బందిని ఆదేశించారు. గ్రామ పంచాయతీల పరిధిలో పారిశుధ్య పనుల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, గ్రామంలో ఎక్కడ చెత్త, చెదారం కన్పించకుండా చూడాలని సూచించారు. ప్రతి రోజు పొడి తడి చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని ఆదేశించారు. అదేవిధంగా అంతర్గత రహదారులు, మురుగు కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రపర్చాలని, నిబంధనలు ఉల్లఘించిన వారికి జరిమాన విధించాలని తెలిపారు.

డీఈఓను కలిసిన ఎస్టీయూటీఎస్ నాయకులు



నస్పూర్ : నూతనంగా ఎన్నికైన రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భట్టారి వెంకటేశ్వర్లు, చీపెల్లి బాపు జిల్లా కార్యవర్గ సభ్యులతో కలిసి గురువారం జిల్లా విద్యాశాఖ అధికారిని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. అనంతరం విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. జిల్లాలో చలి తీవ్రత దృష్ట్యా పాఠశాలల సమయాన్ని ఉదయం 9:40 నుండి సాయంత్రం 4:30 వరకు మార్చాలని కోరారు. రెగ్యులరైజేషన్ ప్రక్రియ పూర్తయి పెండింగ్‌లో ఉన్న ఎస్‌జీటీ, ఎల్‌పీపీఈటీఎస్‌ఏల రెగ్యులరైజేషన్ ప్రొసీడింగ్ వెంటనే జారీ చేయాలని, అలాగే మెడికల్ రీయింబర్స్‌మెంట్ ప్రపోజల్స్‌ను త్వరితగతిన జిల్లా మెడికల్ బోర్డుకు పంపించాలని తెలిపారు. అలాగే వేసవి సెలవుల్లో జరిగిన పార్లమెంట్ ఎలక్షన్‌కు సంబంధించిన ఈఎల్ ప్రిసర్వేషన్ ప్రొసీడింగ్‌ను తక్షణమే జారీ చేయాలని కోరారు. జిల్లాలోని పలు పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి, మరమ్మత్తుల పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా కాంట్రాక్టర్లను ఆదేశించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సంఘ నాయకులు రిటైర్డ్ ఉప విద్యాధికారి చారి, మాజీ ఎస్టీయూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పోకల వెంకటేశ్వర్లు, బీసగౌని శంకర్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు పద్మ, మన్మోహన్, ఆర్థిక కార్యదర్శి సత్యనారాయణ, అదనపు ప్రధాన కార్యదర్శి సుమన్ పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో మేక మృతి

కౌటాల : విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి మూగ జీవి బలైంది. మండల కేంద్రంలోని మొగడ్‌దగడ్ రోడ్ ప్రాంతంలో ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచె లేక గౌత్రె గణపతికి చెందిన మేక విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందింది. దీని విలువ రూ.10వేలు ఉంటుందని, సంబంధిత అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని బాధితుడు కోరాడు.

మళ్లీ కనబడింది..!

- రెండోసారి కెమెరాకు చిక్కిన పులి
- ఆడ పులిగా నిర్ధారణ
- ఒకే కెమెరాకు రెండు సార్లు చిక్కిన రెండు పులులు

నవతెలంగాణ-హాజీపూర్

జిల్లాలోని లక్షెట్టిపేట అటవీ రేంజ్ ముల్కల్ల, పాత మంచిర్యాల అటవీ సెక్షన్ పరిధిలోని గఢ్‌పూర్ ప్రాంతంలో సఫారీ మార్గంలోని ఓ చెట్టుకు ఏర్పాటు చేసిన కెమెరాకు రెండు సార్లు రెండు వేర్వేరు పులుల ఫొటోలు చిక్కాయి. గత నెల 12న ఇదే కెమెరా మగ పులి వెళ్తున్న ఫొటోను తీయగా ఇప్పుడు తాజాగా బుధవారం ఉదయం ఇదే దారి వెంట వెళ్తున్న ఆడ పులి ఫొటోను తీసింది. ఈ తాజా ఫొటోను అటవీ అధికారులు పత్రికలకు విడుదల చేశారు. ముల్కల్ల, పాతమంచిర్యాల అటవీ ప్రాంతాల్లో పులి తిరుగుతోందని సమాచారం అందడంతో అటవీ అధికారులు పులి అడుగుల గుర్తింపు చేపట్టారు. అడుగులను పులి అడుగులుగా నిర్ధారించారు. ముల్కల్ల అటవీ ప్రాంతంలో పెద్ద పులి సంచరిస్తోందని, ప్రజలు, మేకలు, పశువుల కాపరులు అటవీ శివారుల ప్రాంతాలవైపు వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని అటవీ అధికారులు పేర్కొంటున్నారు. పత్తి చేన్లలోకి కూలీలు గుంపులుగా వెళ్లాలని, ఎవరూ కూడా కరెంట్ తీగలు అమర్చకూడదని హెచ్చరికలు జారీ చేశారు.



విస్తృతంగా గాలింపు చర్యలు

లక్షెట్టిపేట అటవీ రేంజ్ అధికారి అత్తె సుభాష్ ఆధ్వర్యంలో ఎఫ్ఎస్ఓ అతావుల్లా, ఎఫ్‌బీఓ రాజేందర్, సంతోష్ గురువారం పాతమంచిర్యాల, ముల్కల్ల, తిమ్మాపూర్ అటవీ బీట్ల పరిధిలో పులుల జాడ కోసం విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. అక్కడక్కడ కనబడిన పులి అడుగులను గమనిస్తూ వాటి కొలతలు చూస్తూ సాయంత్రం వరకు గాలింపు చర్యలు కొనసాగించారు. తిరిగి శుక్రవారం కూడా అడవుల్లో గాలింపు చర్యలు జరుగుతాయన్నారు. ముల్కల్ల శివారులోని అటవీ ప్రాంతంలో గత నెల 13న మేతకు వెళ్లిన బర్రెల మందపై పులి దాడి చేసింది. కాపరులు గట్టిగా కేకలు వేయడంతో అడవిలోకి పారిపోయింది. అదే నెలలో 29న గుడిపేట శివారు బుగ్గగట్టు సమీపంలో గొర్రెల మందపై దాడి చేసిన పులి ఓ గొర్రెను అక్కడికక్కడే చంపేసింది. మరో గొర్రెను నోట కరుచుకుని అటవీ ప్రాంతంలోకి వెళ్లిపోయింది.



సమగ్ర మాస్టర్ ప్లాన్‌కు డ్రోన్ సర్వే



మంచిర్యాల: ప్రభుత్వం చేపట్టిన అమృత్ 2.0 పథకంలో మంచిర్యాల ఎంపికైనందున ప్రభుత్వ ఆదేశాల మేరకు సమగ్ర మాస్టర్ ప్లాన్ కొరకు డ్రోన్ ఏరియల్ సర్వే నిర్వహించడం జరిగిందని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానం నుండి రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్-వరంగల్‌తో కలిసి డ్రోన్ ఏరియల్ సర్వేను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మంచిర్యాల మున్సిపల్ పరిధిలోని నివాస, వాణిజ్య, వ్యవసాయ భూముల గుర్తింపు, అభివృద్ధి, ఇతర అంశాల పరిశీలన కొరకు డ్రోన్ ఏరియల్ సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీలు వేగంగా అభివృద్ధి చెందుతున్న దృష్ట్యా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సర్వేలో భాగంగా అమృత్ 2.0 సంబంధించి నివేదిక అందిన అనంతరం తదనుగుణంగా మాస్టర్ ప్లాన్‌లో మార్పులు చేసి సమగ్ర మాస్టర్ ప్లాన్ రూపొందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల మున్సిపాలిటీని కార్పొరేషన్‌గా మార్చేందుకు ప్రతిపాదనలు ఉన్నందున డ్రోన్ ఏరియల్ సర్వే ద్వారా భూముల సమాచారం సేకరించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్‌రెడ్డి, జిల్లా సంక్షేమాధికారి రౌఫాన్, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి కీర్తి రాజ్‌వీర్, జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, జిల్లా టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ అధికారి పాల్గొన్నారు.

అవార్డులు సాధించిన అధికారులను అభినందించిన కలెక్టర్



నిర్మల్ : జాతీయ స్థాయిలో అవార్డులు సాధించిన జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులను, సిబ్బందిని కలెక్టర్ అభిలాష అభినవ్ [illegible] కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో అభినందించారు. ప్రశంసా పత్రం, జ్ఞాపికలను కలెక్టర్ చేతుల మీదుగా వారికి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. జిల్లాకు రెండు విభాగాల్లో జాతీయ స్థాయి అవార్డులు రావడం గర్వించదగ్గ విషయమని కొనియాడారు. మున్ముందు మరిన్ని అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు. అవార్డులు అధికారుల పనితీరుకు కొలమానమని తెలిపారు. నిర్మల్ గ్రామీణ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన గణపతి మహిళా స్వయం సహాయక బృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమీకృత వ్యవసాయ క్షేత్రానికి, ఉపాధి హామీ పథకంలో భాగంగా అధిక పని దినాలు కల్పించినందుకు పెంబి మండలం ఇటిక్యాల గ్రామ ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు, ఉపాధి హామీ కూలీల అవార్డులు లభించాయి. ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రుల చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. కార్యక్రమంలో డిఆర్‌డిఓ విజయలక్ష్మి, డిపిఎం ఎం.విజయలక్ష్మి, కొండాపూర్ గ్రామ గణపతి స్వయం సహాయక మహిళా సంఘం సభ్యురాలు నవాత్ లక్ష్మి, నిర్మల్ మండల సమాఖ్య అధ్యక్షురాలు నేరెళ్ల ఉమ, వివోఏ దానిమెల సుజాత, అడ్డిగ బోసు, ఆర్.సంతోష్ కుమార్, పి.నర్సయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

భారత రాజ్యాంగానికి బీజేపీ వ్యతిరేకం

- నేటి నుంచి జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సంకె రవి

నవతెలంగాణ-మంచిర్యాల

దేశంలో మతోన్మాదాన్ని పెంచిపోషించడానికి అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగంపై బీజేపీ మూర్ఖంగా ప్రవర్తిస్తోందని, రాజ్యాంగం పట్ల బిజెపి ప్రభుత్వం వ్యతిరేకంగా ఉందని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి సంకె రవి అన్నారు. లోక్ సభలో కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్ అనుచిత వాఖ్యలను ఖండిస్తూ గురువారం జిల్లా కేంద్రంలో ఆయన దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని మతాల పేరుతో విచ్చిన్నం చేయాలని చూస్తున్న బిజెపి ప్రభుత్వం మరోసారి తన నిజ స్వరూపాన్ని పార్లమెంట్ సాక్షిగా బయట పెట్టుకుందని తెలిపారు. కొన్నేండ్లుగా రాజ్యాంగంపై దాడి చేస్తూ వస్తున్న బీజేపీ నాయకులు నేడు అంబేద్కర్‌ను అవమానపరుస్తూ పార్లమెంట్‌లోనే మాట్లాడం తగదన్నారు. బీజేపీ మతోన్మాద ఏజెండా అమలు జరగకపోవడానికి రాజ్యాంగం అడ్డుగా నిలుస్తుందని భావించిన అమిత్ షా, మోడీ నేడు అంబేద్కర్‌పై నీచమైన వాఖ్యలు చేశారన్నారు. అమిత్ షా తన వ్యాఖ్యలను విరమించుకొని దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అమిత్ షాను మంత్రివర్గం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. లేని యెడల రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. డిసెంబర్ 20 నుంచి జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐఆర్పిపి రాష్ట్ర నాయకులు కె.జయరావు, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దుంపల రంజిత్ కుమార్, దూలం శ్రీనివాస్, నాయకులు కాసిపేట రాజేశం, అంబల లక్ష్మణ్ పాల్గొన్నారు.



గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు హామీలు నెరవేర్చేదెప్పుడు?

నవతెలంగాణ-నస్పూర్

సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గెలిచిన గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు నెరవేర్చేది ఎప్పుడని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి ప్రశ్నించారు. గురువారం ఫిట్ సెక్రటరీ మేల్లం శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించిన గేట్ మీటింగ్‌లో మాట్లాడారు. విజిలెన్స్ విచారణ పేరుతో కాలయాపన చేస్తూ కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, వెంటనే పేర్ల మార్పిడిపై గతంలో ఆరు సంఘాలు ఆర్ఎల్సీ వద్ద యాజమాన్యంతో చేసుకున్న ఒప్పందంను అమలు దిశగా గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు యాజమాన్యంతో మాట్లాడి వెంటనే సర్క్యులర్ జారీ చేసి పెండింగ్‌లో ఉన్న వారందరికీ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన రూ.30వేల కోట్ల పైచిలుకు బకాయిలను వెంటనే విడుదల చేసే విధంగా అసెంబ్లీలో ప్రకటన చేయాలని, కేంద్ర ప్రభుత్వానికి 49 శాతం వాటా ఉన్నందున కోల్ బెల్ట్ ప్రాంత ఎంపీలు పార్లమెంట్‌లో కూడా సింగరేణికి రావలసిన బకాయిలపై చర్చించి రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని అన్నారు. సొంతింటి కల, అలవెన్స్‌లపై ఐటి మాఫీ, సీబీఎస్సీ సిలబస్ అంశాలపై సిఐటియు కల్పించిన అవగాహనతో ఎన్నికలలో అన్ని యూనియన్లు ఈ అంశాలను మేనిఫెస్టోలో పెట్టడం జరిగిందని, చివరకు కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు, ముఖ్యమంత్రి సైతం ఈ అంశాల మీద స్పందించడం జరిగిందన్నారు. కానీ ఎలాంటి కార్యాచరణ చేయడం లేదని, ఇప్పుడు వీటిని నెరవేర్చే విధంగా సంతకాల సేకరణ కార్యక్రమం చేయడం జరుగుతుందని, కార్మికులు అందరూ దీనిలో ప్రత్యక్షంగా పాలుపంచుకోవాలని కార్మికులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు గుల్ల బాలాజీ, ట్రెజరర్ కస్తూరి చంద్రశేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ సమ్మయ్య, భగవాన్‌రెడ్డి, అనిల్, రాకేష్, రవీందర్, నరేష్, సత్యనారాయణ, రసిక్, వేణు పాల్గొన్నారు.



సీఎస్ఐ రైడల్ పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు



లక్షెట్టిపేట : పట్టణంలోని సిఎస్ఐ రైడల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ ఈవ్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం క్రిస్మస్ సంబరాలలో భాగంగా సీఎస్ఐ పాఠశాలల ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎస్.డేవిడ్ పాల్ మాట్లాడుతూ సిఎస్ఐ విద్యా సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలు చాలా చక్కగా ఉన్నాయని, ఏసుక్రీస్తు మానవాళికి అందించిన ప్రేమ, శాంతి, మరియు క్రిస్మస్ పండుగ ప్రాముఖ్యతను వివరించారు. అందరూ క్రిస్మస్ పండుగను శాంతియుతంగా, ఉత్సాహంగా జరుపుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పిల్లలు చేసిన నృత్యాలు, నాటికలు అందర్నీ అలరించాయి. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్స్ సత్యవతి, థామస్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

2
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్-నిర్మల్
శుక్రవారం | డిసెంబర్ 20, 2024 | www.navatelangana.com

సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు

నవతెలంగాణ-ముథోల్

మండలంలోని ఆయా గ్రామాల్లో సీసీ రోడ్డు, మురుగు కాల్వల నిర్మాణానికి ప్రభుత్వం రూ.37లక్షలు, నిధులు మంజూరు చేసిందని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గంగారెడ్డి తెలిపారు.



గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలాభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. నిధుల మంజూరుకు కృషి చేసిన సీఎం, ఇన్‌చార్జి మంత్రి సీతక్క, మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పటేల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

వైద్యులు సేవా భావంతో పనిచేయాలి

నవతెలంగాణ-ఖానాపూర్‌టౌన్

దవాఖానాకు వచ్చే రోగుల విషయంలో వైద్యసిబ్బంది సేవా భావంతో ఉండాలని మున్సిపల్ చైర్మెన్ చిన్నం సత్యం సూచించారు. గురువారం ఆయన పట్టణంలోని గాంధీనగర్‌లోని బస్తీ దవాఖానాను సందర్శించి పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. మందుల కాలపరిమితి విషయంలో సిబ్బంది జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ కావలి సంతోష్, కమీషనర్ మనోహర్, సీడీపీఓ సరిత పాల్గొన్నారు.



దేశ ప్రజలకు అమిత్‌షా భేషరతుగా క్షమాపణ చెప్పాలి

• ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అగ్గిమల్ల గణేష్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పార్లమెంట్‌లో దేశ హోమ్ మంత్రి భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవమానించేలా మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ధర్మ సమాజ పార్టీ జిల్లా అధ్యక్షుడు అగ్గిమల్ల గణేష్ మహారాజ్ అన్నారు. దేశంలో అత్యుత్తమ స్థానంలో ఉండి, దేశ హోమ్ శాఖ మంత్రిగా ఉన్న అమిత్‌షా అంబేద్కర్ పేరు కంటే దేవుడి పేరును జపిస్తే ఏడు జన్మల స్వర్గం ప్రాప్తిస్తుందంటూ అంబేద్కర్ పేరును అవమానపరిచేలా మాట్లాడిన అమిత్‌షా అంబేద్కర్‌కు, ఈ దేశ ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని టీఎన్జీఓ భవనంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాయడం వల్లే ఈ దేశంలో ఉన్న కోట్లాదిమంది బీసీ, ఎస్సీ, ఎస్టీలు, అణగారిన కులాలకు మనుషులుగా గుర్తించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ దేశ రాజ్యాంగం దేవుడు ఇచ్చింది కాదని తమకు తాముగా ప్రజల చేత ప్రజల కొరకు రాసుకున్న రాజ్యాంగమని అన్నారు. ఈ దేశ ప్రధాని నరేంద్ర మోడీ కూడా అమీత్‌షా మాటలను సమర్థిస్తున్నట్లుగానే ఉన్నాయని, ఒకవేళ అంబేద్కర్ అవమానించిన అమీత్‌షా క్షమాపణ చెప్పని పక్షంలో ప్రజా సంఘాలు, కుల సంఘాలు, బహుజన పార్టీలను కలుపుకొని ప్రజా ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో ధర్మసమాజ్ పార్టీ గుడిహత్నూర్ మండలాధ్యక్షుడు బడుగు రాజేశ్వర్, ఆదిలాబాద్ అర్బన్ బాధ్యుడు తొంటీకూరి సంతోష్, జైనథ్ మండల బాధ్యుడు గొంటిముక్కుల ఓమన్న, ఇచ్చోడ మండల బాధ్యుడు బడుగు భూమన్న ఉన్నారు.

మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో ...

పార్లమెంటు సమావేశాలలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పట్ల అవమానకరంగా మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు మల్యాల మనోజ్ మాదిగ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తక్షణమే అమిత్‌షా తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నట్టు పేర్కొన్నారు. లేనిపక్షంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్త ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

దళిత సంఘాల ఆధ్వర్యంలో అమిత్‌షా ఫ్లెక్సీ దహనం...

పార్లమెంట్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అంబేద్కర్‌ను కించపరిచే విధంగా మాట్లాడారని, వెంటనే క్షమాపణ చెప్పాలని దళిత సంఘాల నాయకులు రత్నజాడే ప్రజ్ఞాకుమార్ అన్నారు. హోమ్ మంత్రి వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం పట్టణంలోని భుక్తాపూర్‌లో మహా ప్రజ్ఞా బుద్ధవిహార్ ఎదుట జాతీయ రహదారిపై అమిత్‌షా ఫ్లెక్సీని దళిత సంఘాల ఆధ్వర్యంలో దహనం చేశారు. వెంటనే ఆయన బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేని పక్షంలో తెలంగాణలో బీజేపీకి పుట్టగతులుండవని హెచ్చరించారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు మెట్టు ప్రహ్లాద్, ఈశ్వర్, మేకల మల్లన్న, ఉదయ్, కుశ్వర్తబాయి లాండ్గే పాల్గొన్నారు.

లోకేశ్వరం : పార్లమెంట్‌లో బాబా సాహెబ్ అంబేద్కర్‌ను కేంద్రమంత్రి అమిత్‌షా అవమానించడాన్ని దళిత నాయకులు, కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండిస్తూ, మండల కేంద్రంలోని భగత్‌సింగ్ చౌక్ వద్ద అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం చేశారు. అంబేద్కర్ మండల యువజన సంఘం అధ్యక్షుడు శంకర్ మాట్లాడారు. అంబేద్కర్ దళితులకు, ఆదివాసులకు, వెనుకబడిక వారికి, మైనారిటీలకు, పేదలకు ఎప్పుడూ ఆరాధ్యదైవమని అన్నారు. భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి, మంత్రి పదవి అనుభవిస్తూ ఇలాంటి వ్యాఖ్యలు చేయడాన్ని మాలలు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆయన వెంటనే మంత్రి పదవికి రాజీనామా చేయాలని ఆయన పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఆయన రాజీనామా చేసే వరకు ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండలాధ్యక్షులు మోడం శంకర్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి , ఎస్సీ వ్యతిరేక కమిటీ తాలూకా ఉపాధ్యక్షుడు శ్రీరాములు, మండల గౌరవాధ్యక్షుడు దండే రమేష్, మాజీ ఎంపీటీసీ సాయన్న, డీలర్ గంగన్న, మండల జనరల్ సెక్రటరీ చందు, కైలాస్, బండి ప్రశాంత్, కాంగ్రెస్ సెక్రటరీ సుధీర్‌రెడ్డి, తాలూకా యూత్ అధ్యక్షుడు షఫీ పాల్గొన్నారు.

ముథోల్ : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షా దిష్టి బొమ్మను గురువారం ముథోల్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక కమిటీ, అఖిలపక్షం ఆధ్వర్యంలో అమిత్‌షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. భారత రాజ్యాంగంతో దేశంలో కోట్లాది మంది అణగారిన వర్గాల గొంతుగా మారి అన్నీ వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన విశ్వజ్ఞాని బాబా సాహెబ్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయటం సరికాదన్నారు. ప్రధాని మోడీకి ఎమైన చిత్తశుద్ధి ఉంటే తక్షణమే అమిత్‌షాను తన క్యాబినెట్ నుంచి భర్తరఫ్ చేయాలని, అమిత్‌షా క్షమాపణలు చెప్పని యెడల దేశ వ్యాప్తంగా భాజపాకు తీవ్ర ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు, విఠల్ కాంబ్లే, ప్రకాష్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గంగారెడ్డి, ప్రేమ్‌నాథ్ రెడ్డి, నాజిమ్, అఫ్రోజ్‌ఖాన్, ఎజాజ్, శ్రీనివాస్‌గౌడ్, సురేందర్‌రెడ్డి, డి.ప్రసాద్, అశోక్, నగేష్, దళిత సంఘ నాయకులు పాల్గొన్నారు.



లోకేశ్వరం



ముథోల్

బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



నవతెలంగాణ-తలమడుగు

బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా మహిళ సాధికారత సమన్వయకర్త యశోధ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం, మహిళాభివృద్ధి, శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో బాలికలను రక్షిద్దాం-బాలికలను చదివిద్దామనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. బాలల హక్కులు, బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలు, బాల్యవివాహాల చట్టం పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాలికల విద్య ప్రాధాన్యత, సోషల్ మీడియా వల్ల కలిగే నష్టాలు, పోక్సో చట్టం, లింగ సమానత్వం, లింగ వివక్ష నిర్ధారణతో పాటు పలుచట్టాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జీ ప్రధానోపాధ్యాయులు చంద్రమ్మ, ఉపాధ్యాయులు వినోద్‌రెడ్డి, మురళీధర్, మేకల రమకాంత్, మహిళా సాధికారత సిబ్బంది కోటేశ్వర, నిఖలేశ్వర్, కిసాన్ మిత్ర సంస్థ రమాకాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

బ్రిడ్జి వద్ద ప్రమాద నియంత్రికల ఏర్పాటు



నవతెలంగాణ-నిర్మల్‌రూరల్

నిర్మల్ రూరల్ మండలం చిట్యాల బ్రిడ్జి వద్ద వరుస ప్రమాదాలు జరగడంతో ఇటీవల మరమ్మత్తులు చేసిన వంతెనపై రోడ్డు ప్రమాదాల నివారణకు నిర్మల్ రూరల్ సీఐ రామకృష్ణ, ఎస్సై లింబాద్రి ఎన్‌హెచ్ఏఐ వారితో మాట్లాడి బ్రిడ్జి వద్ద సైన్ బోర్డులు, సోలార్ లైట్లు, రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేశారు.

ఉద్యోగాలు సాధించిన యువకులకు సన్మానం



నవతెలంగాణ-నార్నూర్

ఇటీవల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన మండల కేంద్రానికి చెందిన కాంబ్లె కిరణ్ బీఎస్ఎఫ్ సయ్యద్ జునేద్, సీఐఎస్ఎఫ్ లను మాజీ సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బానోత్ గజానంద్ నాయక్ గురువారం మండల కేంద్రంలో శాలువాతో ఘనంగా సన్మానం చేసి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్య సాధన కోసం నిరంతరం శ్రమించాలని యువతీ, యువకులు వీరిని స్పూర్తిగా పొందాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ బీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు జ్ఞానోబా పుష్కర్, జేఏసీ మాజీ చైర్మెన్ రాథోడ్ ఉత్తం, మాజీ జెడ్పీటీసీ బ్రిజులాల్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ షేక్ దాదే అలీ, ప్యాక్స్ డైరెక్టర్ దుర్గే కాంతారావ్, దళిత రాష్ట్ర నాయకులు నర్సింగ్ మోరే ఉన్నారు.

రాష్ట్రస్థాయి బయోసైన్స్ టాలెంట్‌కు విద్యార్థిని ఎంపిక



నవతెలంగాణ-ఖానాపూర్

తెలంగాణా బయోసైన్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన బయోసైన్స్ టాలెంట్ టెస్టులో మస్కాపూర్ ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థిని మైస నందిని ఎంపికయ్యారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి ఆంగ్ల మాధ్యమం విభాగంలో ప్రథమ స్థానం సాధించి, రాష్ట్రస్థాయి పరీక్షకు ఎంపికైంది. ఈ సందర్భంగా గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థినిని పలువురు అభినందించారు. 50 మార్కులకు 47 మార్కులు సాధించటం హర్షణీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్‌రావు, ఉపాధ్యాయులు తొంటి శంకర్, కుర్ర శేఖర్, జాడి శ్రీనివాస్, వెన్నం అంజయ్య, శోభారాణి, షఫీ, ఇమ్రాన్, ఫరాజ్, కిషన్ ప్రసాద్, లక్ష్మణరావు, చందన, విజయ్, రవి పాల్గొన్నారు.

ఎన్నికల పట్ల విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

మండలంలోని యాపల్‌గూడ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఎన్నికలు నిర్వహించి, విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపాయి. ఎన్నికల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు గురువారం పాఠశాలలో మాక్‌పోలింగ్ నిర్వహించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అనేది బలమైన ఆయుధమన్నారు. నాయకుల తల రాతను మార్చేది కూడా ఈ ఓటేనని అన్నారు. అంతటి బలమైన ఓటు విలువను తెలియజేయడంతో పాటు ఎన్నికలపై అవగాహన కల్పించేందుకు అవగాహన కల్పించారు. పాఠశాల ఉపాధ్యాయులు దగ్గరుండి విద్యార్థులకు ఎన్నికల విధులు, ఓటు వేయడం వంటి ప్రక్రియలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.రాములు, సీనియర్ ఉపాధ్యాయులు ఎస్.వినోద్‌రెడ్డి, ఎన్.వినోద్ కుమార్, కె.వేణు, అమ్మఆదర్శ పాఠశాల కమిటి చైర్మెన్ మామిళ్ల పార్వతి పాల్గొన్నారు.

సోన్ మండల బూత్ కమిటీల ఏర్పాటు

నవతెలంగాణ-నిర్మల్‌రూరల్

సోన్ మండలంలో బీజేపీ బూత్ కమిటీని ఏర్పాటు చేశారు.131వ బూత్ అధ్యక్షుడిగా భూపతిరాజు, సెక్రటరిగా గంగారపు నవీన్, 132వ అధ్యక్షుడిగా రంజిత్, జనరల్ సెక్రటరీగా శివరాత్రి భీమేష్, 133వ అధ్యక్షుడిగా వెంకటరమణ, సెక్రటరీగా బోనగిరి సురేష్, 134వ అధ్యక్షుడిగా గణేష్, ప్రధాన కార్యదర్శిగా అశోక్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నరేష్, అశోక్ పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఎలాంటి పరీక్ష విధానం లేకుండా వైద్యారోగ్యశాఖలో కాంట్రాక్ట్ ప్రతిపాదికన విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని, తెలంగాణ వైద్యారోగ్య ఉద్యోగ సంఘాల పోరాట కమిటీ జిల్లా కన్వీనర్ నవీన్ డిమాండ్ చేశారు. తెలంగాణ వైద్య ఆరోగ్య ఉద్యోగ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట 48 గంటల నిరసన చేపట్టారు. గురువారం తొలి రోజు వీరి నిరసనకు సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్, ఉపాధ్యక్షుడు లింగాల చిన్నన్న మద్దతు తెలిపి పూలమాలలు వేసి నిరసన ప్రారంభించారు. ప్రభుత్వం వెంటనే కాంట్రాక్ట్ ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వైద్యారోగ్య ఉద్యోగ సంఘాల పోరాట కమిటీ జిల్లా కన్వీనర్ నవీన్ మాట్లాడుతూ వైద్యారోగ్యశాఖలో 20 సంవత్సరాలుగా చాలీచాలని వేతనంతో కాంట్రాక్ట్ పద్ధతిన ఏఎన్ఎంలు పని చేస్తున్నారన్నారు. పని భారంతో పాటు వయసు కూడా పెరుగుతుందన్నారు. గత ప్రభుత్వ హయంలో సమ్మెలో చేసిన సందర్భంలో రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చి కమిటీని ఏర్పాటు చేశారన్నారు. ఇప్పటి వరకు ఆ కమిటీ రిపోర్టు ఇవ్వలేదన్నారు. నూతన ప్రభుత్వం మళ్లీ పరీక్ష విధానం తీసుకువచ్చిందన్నారు. కాంట్రాక్ట్ పద్ధతిలో ఉన్న డాక్టర్లను ఎలాంటి పరీక్ష లేకుండా, రెగ్యులర్ చేస్తున్న ప్రభుత్వం ఏఎన్ఎంలను మాత్రం ఎందుకు పరీక్ష నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అగ్గిమల్ల స్వామి, ఏఎన్ఎంలు పుష్పల, ఆనందబాయి, పద్మ తులసి, లలిత, మనీలత, ప్రియదర్శిని, అనురాధ, అహల్య, లక్ష్మి, కరుణ పాల్గొన్నారు.

రహదారిని తరగతి గదిగా మార్చి నిరసన

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

విద్యాభివృద్ధికి తోడ్పడుతూ భావి భారత పౌరుల తీర్చిదిద్దటంలో కీలకపాత్ర పోషిస్తున్న తమ న్యాయమైన సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షురాలు ప్రియాంక ఆరోపించారు. కలెక్టరేట్ ఎదుట కొనసాగుతున్న సమగ్ర ఉద్యోగుల సమ్మె గురువారం పదో రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా పట్టణంలోని ఎన్టీఆర్ చౌక్‌లో రహదారిపై పుస్తక పఠనం చేసి వినూత్న నిరసన తెలిపారు. రహదారిని తరగతిగదిగా మార్చి పుస్తక పఠనం చేశారు. ముందుగా ప్రతిజ్ఞ చేసి బోధన చేపట్టారు. సీఎం ఇచ్చిన హామీల నెరవేర్చాలంటూ నినాదాలు చేశారు.



సమ్మెకు సంఘీభావం తెలిపిన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్

సమ్మెకు పలువురు సంఘీభావం..

దీక్ష శిబిరాన్ని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కిరణ్ సందర్శించారు. తమ న్యాయమైన హక్కుల కోసం పోరాటం చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులది ఆకలి పోరాటమని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పట్టింపులను వదిలి సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వాలు కాంట్రాక్ట్ ఉద్యోగులను ఇలానే మోసం చేశాయని, కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసే ప్రయత్నం చేస్తే అదే గతి పడుతుందని హెచ్చరించారు. అలాగే సీపీఎస్ యూనియన్ రాష్ట్ర నాయకులు తిరుమల్‌రెడ్డి, చిన్నారెడ్డి, సత్యనారాయణ, పీఆర్టీయూ మాజీ జిల్లా అధ్యక్షులు సత్యనారాయణగౌడ్, దారట్ల జీవన్ సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పార్థసారథి, కేశవ్, ప్రశాంత్‌రెడ్డి, దీప్తి, మల్లికా, నవీన, వెంకటి, దేవదర్శన్, సురేందర్, మంగేష్, ఉద్యోగులు పాల్గొన్నారు.



రహదారిని తరగతి గదిగా మార్చి, పాఠాలు బోధిస్తున్న ఉద్యోగులు

నిర్మల్‌లో ముళ్ల పందులు స్వాధీనం



నవతెలంగాణ-నిర్మల్‌రూరల్

నిర్మల్‌లో మూడు ముళ్ల పందులను స్వాధీనం చేసుకున్నట్లు ఎఫ్ఆర్‌ఓ రామకృష్ణారావు తెలిపారు. గురువారం కొండాపూర్ బైపాస్ వద్ద అనుమానాస్పదంగా బైక్‌పై వెళ్తున్న ఇద్దరిని తనిఖీ చేయగా మూడు చనిపోయిన ముళ్ళ పందులు లభించినట్లు వెల్లడించారు. నిర్మల్‌కు చెందిన విజయ్, నాగరాజు వాటిని దిలావర్‌పూర్ అటవీ ప్రాంతంలో చంపి విక్రయించడానికి తీసుకువెళ్తుండగా పట్టుకున్నామన్నారు. వారిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచామని తెలిపారు.

పలు నిర్మాణ పనులకు భూమిపూజ

నవతెలంగాణ-ఖానాపూర్‌టౌన్

పట్టణంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలలో మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టడానికి గురువారం మున్సిపల్ చైర్మెన్ చిన్నం సత్యం భూమిపూజ చేశారు. ఆయా సెంటర్లలో మరుగుదొడ్లు లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని గతంలో అంగన్‌వాడీ టీచర్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన స్పందించి, చైర్మెన్‌కు చెప్పడంతో నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. తమ విన్నపానికి స్పందించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుకు ఐసీడీఎస్ అధికారులు, టీచర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అబ్దుల్ ఖలీల్, సీడీపీఓ సరిత, కమీషనర్ మనోహర్, నాయకులు, టీచర్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కుమురంభీం ఆసిఫాబాద్
శుక్రవారం | డిసెంబర్ 20, 2024 | www.navatelangana.com

యువకులకు వాలీబాల్ కిట్టు అందజేత

నవతెలంగాణ-పెంచికల్‌పేట్



మండలంలోని బొంబాయిగుడ గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాష్ గ్రామానికి చెందిన యువకులకు గురువారం వాలీబాల్ కిట్టు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడంతో పాటు వ్యక్తుల మధ్య పోటీతత్వం పెంచుతాయని, క్రీడల వల్ల యువత శారీరకంగా, మానసికంగా ధృడంగా తయారవుతారని తెలిపారు. అలాగే యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పొట్టే గణపతి, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

సాంస్కృతిక సారథి సమీక్షలో జిల్లా కళాకారులు

నవతెలంగాణ-ఆసిఫాబాద్



రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన విజయోత్సవాలు విజయవంతం కావడంలో కళాకారులు ముఖ్య పాత్ర పోషించగా వారితో గద్దర్ కూతురు సాంస్కృతిక సారథి రాష్ట్ర చైర్పర్సన్ వెన్నెల హైదరాబాద్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కళాకారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను వివరించగా జిల్లాలో విజయోత్సవాలు విజయవంతం కావడానికి కళాకారులు చేసిన కృషిని అభినందించారు. కార్యక్రమంలో ఆసిఫాబాద్ జిల్లా కళాకారుల టీం లీడర్ కొప్పర్తి సురేందర్, కళాకారులు గొడిశెల బాపు, కొదాది సోమశేఖర్, మరప పురుషోత్తం, కుమ్మరి శ్రావణ్ కుమార్, గుండ శిరీష, గొల్లపల్లి శిరీష పాల్గొన్నారు.

నదీ పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఎఫ్‌డీఓ వినయ్ కుమార్ సాహు



నవతెలంగాణ-కౌటాల

నది పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎఫ్‌డీఓ వినయ్ కుమార్ సాహు అన్నారు. గురువారం మండలంలోని గుండాయిపేట్ గ్రామ సమీపంలో ఒక రైతు మిర్చి తోటలో పెద్ద పులి పడుకోని ఉండటం చూసిన ఆ రైతు పరుగెత్తుకుంటూ ఊర్లోకి వెళ్లి ఊరి వాళ్ళ సాయంతో అటవీ అధికారులకు సమాచారం అందించారు. వెంటనే అటవీ అధికారులు, ఎఫ్‌డీఓ వినయ్ కుమార్ సాహు సిబ్బందితో కలిసి వచ్చి పులి అడుగులను గుర్తించి పులి ఉన్నట్లు నిర్ధారించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటు మహారాష్ట్ర తెలంగాణకు అటవీ ప్రాంతం ఆనుకోని ఉండడంతో మహారాష్ట్ర నుండి పులి ఇటు వచ్చి ఉండొచ్చని తెలిపారు. చేండ్లకు పనులకు వెళ్లే రైతులు గుంపులుగుంపులుగా వెళ్లాలని సూచించారు. అటవీ అధికారులు పొలం పనులు చేసుకునేలా తమకు సహకరించాలని లేకుంటే మా నిర్ణయం మేము తీసుకుంటామని గుండాయిపేట్ గ్రామ రైతులు అధికారులను హెచ్చరించారు.

కొత్త హంగులతో అందంగా తీర్చిదిద్దారు



నవతెలంగాణ-కౌటాల

కొత్త హంగులతో పాఠశాలను అందంగా తీర్చిదిద్దారని తహసీల్దార్ ఇందారపు పుష్పలత అన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ కింద సర్కార్ బడిలో సౌకర్యాలు కల్పించేలా ముందుకు వచ్చి పనులు చేయించడం అభినందిం చదగిన విషయమన్నారు. గురువారం మండలంలోని ముత్తంపేట్ ప్రాథమిక పాఠశాలను ఎంపీడీఓ ప్రసాద్, ఎంఈఓ హన్మంతు, ఎస్సై ఎస్.మధుకర్‌తో కలిసి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆ పాఠశాలను సీఎస్ఆర్ కింద స్కూల్‌లో చేసిన పనులను పరిశీలించారు. విద్యార్థులకు సమకూర్చిన బెంచీలు, టేబుల్లు అందించారు. గతంలో విరిగిన గేటు, పనికి రాకుండా చెడిపోయిన టాయిలెట్స్, రంగు ఎలిసిపోయిన బడి ఇప్పుడు కొత్త హంగులతో అందంగా మారిడంపై హర్షం వ్యక్తం చేశారు. గ్రామ శివారులో స్టోన్ క్రషర్ నిర్వహిస్తున్న వల్లభనేని కన్స్ట్రక్షన్ కంపెనీ తమ వంతు సామాజిక భాద్యతగా రూ.3 లక్షలు వెచ్చించి బాయ్స్, గర్ల్స్ టాయిలెట్స్ పూర్తిగా రినోవేశన్ చేశారు. కార్యక్రమం సందర్భంగా పదో తరగతి స్టూడెంట్‌కి పరీక్షా ప్యాడ్‌లు, పెన్స్, మిగిలిన పిల్లలకు నోట్ బుక్స్, పెన్నులు అందించారు. ఇందులో కంపెనీ ప్రతినిధులు రవి, సతీష్ అంజన్న, శంకర్, మాజీ సర్పంచ్ ఆదే శ్రీనివాస్‌ఉన్నారు.

మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అరెస్ట్

నవతెలంగాణ-దహెగాం



ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ మాలమహానాడు నిర్వహించిన చలో అసెంబ్లీ కార్యక్రమానికి తరలివేళ్లకుండా మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దుంద్ర శ్రీనివాస్‌ను గురువారం ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరన్నారు. ఎస్సీ వర్గీకరణ చేపట్టకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ అన్నారు. మండలంలోని బాబాపూర్ గ్రామంలో నూతన అంగన్‌వాడీ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మౌలిక వసతులు కల్పన కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గ్రామాల నుండి మండల కేంద్రాలకు ఒక్క వరస తార్ రోడ్డు, అక్కడి నుండి జిల్లా కేంద్రానికి రెండు వరుసల తారు రోడ్లు నిర్మించనున్నట్లు తెలిపారు. వీటితో పాటు అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు మసాడే చరణ్, సీనియర్ నాయకులు వసంత్ రావు, జిల్లా యూత్ అధ్యక్షులు గుండా శ్యామ్, పట్టణ అధ్యక్షులు రఫిక్, నాయకులు బదావత్ శివప్రసాద్ నాయక్, గంగారాం, బబ్లు, చునర్కర్ దీపక్ పాల్గొన్నారు.

నేడు బయాలజీ సైన్స్ టాలెంట్ జిల్లా స్థాయి పరీక్ష

నవతెలంగాణ-కాగజ్‌నగర్

బయాలజీ సైన్స్ టాలెంట్ జిల్లా స్థాయి పరీక్షను శుక్రవారం కాగజ్‌నగర్ పట్టణంలోని జెడ్పీఎస్ఎస్, పెట్రోల్‌పంపు పాఠశాలలో నిర్వహించనున్నట్లు బయాలజీ ఫోరం గౌరవాధ్యక్షుడు జాడి కేశవ్, అధ్యక్షుడు బత్తుల శాంతికుమార్, ప్రధాన కార్యదర్శి వడ్లూరి రాకేష్, కోశాధికారి బడుగు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 1-30కు నిర్వహించబడే ఈ పరీక్షకు మండల స్థాయి పరీక్షలో ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులు హాజరు కావాల్సి ఉంటుందని వారు పేర్కొన్నారు. ప్రతీ విద్యార్థితో పాటు ఒక గైడ్ టీచర్ ఉండాలని సూచించారు.

ఆటల్లో గెలుపోటములు సహజం

- బెల్లంపల్లి ఏరియా జీఎం శ్రీనివాస్
- క్రికెట్ పోటీల విజేత శ్రీరాంపూర్ ఏరియా



నవతెలంగాణ-రెబ్బెన

ఆటల్లో గెలుపు ఓటములు సహజమని బెల్లంపల్లి ఏరియా జీఎం ఎం.శ్రీనివాస్ అన్నారు. గెలుపు ఓటములతో సంబంధం లేకుండా ప్రతి ఉద్యోగి క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. డబ్ల్యూపీఎస్, జీఏ 91వ వార్షిక క్రీడా పోటీలలో భాగంగా గోలేటిలోని శ్రీభీమన్న క్రీడా మైదానంలో కంపనీ స్థాయి క్రికెట్ పోటీలు మూడు రోజుల పాటు జరిగాయి. బుధవారం ఉత్కంఠగా జరిగిన ఫైనల్ పోటీలో ఆర్‌జీ-1, ఆర్‌జీ-2 జట్టుపై శ్రీరాంపూర్ జట్టు ఒక్క పరుగు తేడాతో గెలుపొందింది. అనంతరం నిర్వహించిన బహుమతులను జీఎం అందించారు. యువ ఉద్యోగ క్రీడాకారులకు మంచి నైపుణ్యం ఉందన్నారు. గెలుపు ఓటములతో సంబందం లేకుండా ప్రతి దినం క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. గోలేటిలో ఉద్యోగులు, స్థానికుల క్రీడా సాధన కోసం సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. మంచి జట్టుతో కోల్ ఇండియా పోటీల్లో పాల్గొని సింగరేణి జట్టును ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. విన్నర్, రన్నర్ జట్లు, రేఫరీలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకుడు ఎస్.తిరుపతి, ఎస్ఓటూజీఎం కె.రాజమల్లు, ఏరియా ఇంజినీర్ భీమ్‌రావ్ జాడే, ప్రాజెక్ట్ ఇంజినీర్ వీరన్న, పర్సనల్ మేనేజర్ ఆర్.తిరుపతి, భూపాలపల్లి, శ్రీరాంపూర్ ఏరియా స్పోర్ట్స్ సూపర్‌వైజర్లు శ్రీనివాస్, అశోక్, ఎస్ఈ(సివిల్) మదీనా బాషా, సీనియర్ పర్సనల్ అధికారి డి.ప్రశాంత్ పాల్గొన్నారు.

చిన్నారులను అభినందించిన జీఎం

చెస్ సబ్ జూనియర్ విభాగంలో సీఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన సింగరేణి ఉద్యోగుల చిన్నారులను జీఎం ఎం.శ్రీనివాస్ అభినందించారు. ఖైరిగూడ ఓసీలో ఎలక్ట్రికల్ సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్న హీరాలాల్ కుమారుడు అవినాస్, ఈపీ ఆపరేటర్‌గా పనిచేస్తున్న సత్యనారాయణ కుమారుడు బువన్ రుషి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. నైపుణ్యాన్ని మరింతగా పెంచుకొని జాతీయ స్థాయిలో రాణించాలని జీఎం అన్నారు. కార్యక్రమంలో చెస్ అసోసియేషన్ జిల్లా అద్యక్షుడు ఎస్ సంపత్ కుమార్, ఉపాధ్యక్షుడు బోగే ఉపేందర్, పీఓ ఎం.నరేందర్, ప్రాజెక్ట్ ఇంజినీర్ వీరన్న, పర్సనల్ మేనేజర్ ఆర్.తిరుపతి పాల్గొన్నారు

సంఘ విద్రోహశక్తులకు దూరంగా ఉండాలి

- పోలీసులు మీకోసంలో ఎస్పీ శ్రీనివాస్ రావు

నవతెలంగాణ-బెజ్జూర్

సంఘవిద్రశక్తులకు యువత దూరంగా ఉండాలని ఎస్పీ డీవీ.శ్రీనివాసరావు అన్నారు. గురువారం మండలంలోని నాగపెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా ఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. జిల్లాలో యువత పెడదారి పట్టకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో మహిళల రక్షణ కోసం రెండు షీ టీంలు పనిచేస్తున్నాయన్నారు. గ్రామాల్లో సమస్యలుంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. బెజ్జూరు మండలంలోని మారుమూల మొగవెల్లి నుంచి గూడెం రోడ్డు మరమ్మతులు పోలీస్‌ల ఆధ్వర్యంలో చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం నాగపెల్లి గ్రామంలో 100 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణిచేశారు. పోలీస్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించి ఉచితంగా మందులు



పంపిణీచేశారు. కార్యక్రమంలో కాగజ్‌నగర్ డీఎస్పీ రామానుజన్, కౌటాల సీఐ ముత్యం రమేష్, బెజ్జూర్ ఎస్సైకే ప్రవీణ్ పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-కాగజ్‌నగర్

టీఎస్‌యూటీఎఫ్ జిల్లా నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. జిల్లా మహాసభల సందర్భంగా నిర్వహించిన ఈ ఎన్నికకు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి, రాష్ట్ర కార్యదర్శి గోల్కొండ శ్రీధర్ ఎన్నికల అధికారులు, పర్యవేక్షకులుగా వ్యవహరించారు. నూతన కమిటీలో జిల్లా అధ్యక్షురాలిగా వైద్య శాంతికుమారి, ఉపాధ్యక్షులుగా సోయం ఇందూరావు, మహిళా ఉపాధ్యక్షురాలిగా లైసెట్టి ప్రీతి, కోశాధికారిగా తంగిడిపెల్లి రమేష్, ప్రధాన కార్యదర్శిగా కాంపెల్లి ఊశన్న, జిల్లా కార్యదర్శులుగా హేమంత్‌షిండే, రాజకమలాకర్‌రెడ్డి, బూరం దుర్గయ్య, జుట్టు మహిపాల్, దుర్గం తులసీరాం, జాదవ్ సుభాష్, సిహెచ్ శ్రీనివాస్, అడిట్ కమిటీ కన్వీనర్‌గా సమ్మయ్య, సభ్యులుగా నవీన్‌కుమార్; త్రిముఖ్‌రావు, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా గుగులోత్ రవికుమార్‌లను ఎన్నుకున్నారు.

అమిత్ షా వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి



ఆసిఫాబాద్ : అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

బడుగుబలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్‌ను కించపరిచేలా పార్లమెంట్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ హెచ్చరించారు. అమిత్ షా వ్యాఖ్యలు నిరసిస్తూ డీవైఎఫ్ఐ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఆయన దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి మార్గదర్శి లాంటివాడు అంబేద్కర్ అని అన్నారు. కేంద్ర మంత్రి అమిత్ షా ఒంటినిండా మనువాద భావజాలాన్ని నింపుకొని అంబేద్కర్‌ని అవమానకరంగా మాట్లాడడం ఈ దేశ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరచడమేనన్నారు. దేశంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు హక్కులు, బాధ్యతల పరంగా రక్షణలను కల్పిస్తూ వారి ఎదుగుదల కోసం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం సర్వోన్నతమైనదని అది జీర్ణించుకోలేని మనువాద పాలకులు కులాధిపత్య, మతాధిపత్య భావజాలాన్ని విస్తరింపచేయడానికి సమానత్వాన్ని ఆకాంక్షించిన అంబేద్కర్‌ని విస్మరిస్తున్నారని ఆరోపించారు. ఇది భారత రాజ్యాంగ ఆకాంక్షలకు వ్యతిరేకమన్నారు. ప్రధానమంత్రి మోడీ, కేంద్రమంత్రి అమిత్ షాలు ఈ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు గేడం టీకానంద్, గొడిసెల కార్తీక్, షాఫిక్, రాజేష్ పాల్గొన్నారు.

కెరమెరి : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను ఉద్దేశిస్తూ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా చేసిన వాఖ్యలను ఖండిస్తున్నామని, తక్షణమే ఆయన పదవికి రాజీనామా చేయాలని టీఎమ్మార్పీస్ జిల్లా అధ్యక్షులు బొమ్మెన ధర్మయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద టీఎమ్మార్పీస్ నాయకులతో కలిసి మాట్లాడారు. రాజ్యాంగ దినోత్సవంపై రాజ్యసభలో జరిగిన చర్చలో భాగంగా అంబేద్కర్‌ను అమిత్ షా కించ పర్చేలా మాట్లాడడం సరైంది కాదన్నారు. అంబేద్కర్ కు బదులు దేవుడిని స్మరిస్తే ఏడు జన్మల పుణ్యం వస్తాదని, అంబేద్కర్‌ను అవమానించేలా మాట్లాడరని తెలిపారు. దేశ ప్రజలకు అమిత్ షా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దళితులంతా ఏకమై తగిన రీతిలో గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో టీఎమ్మార్పీస్ మండల అధ్యక్షులు గోగర్ల అశోక్, నాయకులు సముద్రాల తిరుపతి, కంబాల శ్రీనివాస్, పోర్ల స్వామి, తిరుసుల్ల మల్లేష్, శ్రీనివాస్, వెంకటి పాల్గొన్నారు.

వాంకిడి : కేంద్ర మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా గురువారం ఎన్‌హెచ్ఐ రహదారిపై మండల దళితుల సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కార్ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగం రచించడం వల్లనే అమిత్ షా కేంద్ర హోం మంత్రి కాగలరనే విషయాన్ని మరిచిపోయి అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుర్నులే నారాయణ, కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు దుర్గం ప్రశాంత్, భారతీయ బౌద్ధ మహాసభ మండల అధ్యక్షుడు జైరాం ఉప్రే, సమాజ అధ్యక్షుడు విలాస్ కోబ్రాగడే, రాజేంద్రప్రసాద్,సిద్దార్థ యువజన సంఘం అధ్యక్షులు మహేష్, అంబేద్కర్ సంఘం నాయకులు దుర్గం సునీల్, దుర్గం హంసరాజ్, దుర్గం శ్యామ్ రావు, దుర్గం దీపక్, మహుల్కర్ అరుణ్, ఉప్రే రోషం, విఠల్, నూతన్, కమలాకర్, మాజీ సర్పంచ్ బాబాయ్ రావు, ఓమాజీ, ఇంధని, సరంది, బంబారా, ఖమాన, కన్నర్‌గావ్ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

పెంచికల్‌పేట్ : కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించి మండలంలోని ప్రజాస్వామ్య వాదులు సంఘాల నాయకులు మండల కేంద్రంలో అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి స్థానంలో ఉండి ప్రభుత్వ చట్టసభల్లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవమానిస్తూ కించపరిచడం జరిగిందిన్నారు. కార్యక్రమంలో లహన్ రాజ్, రాంచందర్, ఆశన్న, బీమయ్య, ప్రేమానందం, చిన్నన్న, పురుషోత్తం, మధుకర్ పాల్గొన్నారు.

సిర్పూర్(టి) : భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంట్‌లో అవమానకరం వ్యాఖ్యలు చేయడం ఆయన అజ్ఞానానికి నిదర్శనమని అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు నగరాడే రాజు అన్నారు. గురువారం పార్లమెంట్‌లో అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ మండల అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ భవనం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి చౌరస్తాలో అమిత్ షా దిష్టిబొమ్మ దహనం చేసి అంబేద్కర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ వ్యాఖ్యలు దళితులను, మైనార్టీలను అణిచివేసే విధంగా ఉన్నాయన్నారు. భవిష్యత్తులో రాజ్యాంగాన్ని రద్దుచేసి ఆర్ఎస్ఎస్, బీజేపీ దేశంలో మనువాదాన్ని ప్రవేశపెట్టాలని ఆలోచనలో ఉందని ఆరోపించారు. అమిత్ షా క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు విక్రం, తులసిరామ్, తిరుపతి, ప్రభాకర్, వసంత్, శివరాం, నానాజీ, సురేష్, సునీల్, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.



కెరమెరి



పెంచికల్‌పేట్



సిర్పూర్(టి)

వైశ్యులు రాజకీయాల్లో రాణించాలి

- రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత



నవతెలంగాణ-కాగజ్‌నగర్

వైశ్యులు రాజకీయాలలో రాణించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ ఛైర్మన్ కాల్వ సుజాత అన్నారు. కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమం గురువారం కాగజ్‌నగర్ పట్టణంలోని వాసవి ఫంక్షన్ హాలులో నిర్వహించారు. దీనికి హాజరైన కాల్వ సుజాత మాట్లాడుతూ ఆర్యవైశ్యులు ఏ సమస్యలతో వచ్చినా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని అన్నారు. ప్రస్తుతం రాజకీయాలలో వైశ్యులు వెనుకబడి ఉన్నారని, రాజకీయపరంగా అవకాశాలు వచ్చినపుడు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అధికార కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తే తాను వారికి మద్దతుగా వచ్చి ప్రచారంలో పాల్గొంటానని ప్రకటించారు. ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో వైశ్యులు ఉంటారని, ఆ గ్రామ రైతులకు వారు అండదండగా ఉంటారని అన్నారు. సమాజసేవా కార్యక్రమాలలో వైశ్యులు ముందు నిలువాలని సూచించారు. అనంతరం నూతన అధ్యక్షులు రాచకొండ నాగేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శి తూడూరు అమృత్‌సాగర్, కోశాధికారి కొడిప్యాక సంతోష్‌తో పాటు కార్యవర్గ సభ్యులు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా సంఘం అధ్యక్షురాలు ఉప్పల శారద, రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు ఇరుకుల్ల రామకృష్ణ, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ముక్త శ్రీనివాస్, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు కొత్త వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ స్వామిశెట్టి రాజేందర్, స్థానిక నాయకులు రావి శ్రీనివాస్, డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, చిలువేరు సత్యనారాయణ, కాసం శ్రీనివాస్, గంధం శ్రీనివాస్, మైలారపు మురళీధర్ పాల్గొన్నారు.

పాఠశాలల పనివేళల్లో మార్పు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో పనివేళల్లో శుక్రవారం నుండి మార్పు చేస్తూ కలెక్టర్ వెంకటేష్ ధోత్రే గురువారం ఉత్తర్వులు విడుదల చేశారు. కొద్ది రోజులుగా చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ఉదయం 9 గంటల 15 నిమిషాలకు ప్రారంభం కావాల్సిన పాఠశాలలు 9:40కి మార్పు చేసినట్లు సాయంత్రం 4:30 వరకు కొనసాగుతాయని తెలిపారు. ఈ ఉత్తర్వులు ప్రభుత్వ, స్థానిక సంస్థల, కేజీబీవీ, ఆదర్శ పాఠశాలలు, ప్రయివేట్ పాఠశాలలకు వర్తిస్తాయని, ఎవరైనా నిబంధనలు ఉల్లంగిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవరకు ఇదే సమయసారిని పాటించాలని ఆదేశించారు.

పిల్లల్లో అభ్యసన ఫలితాల పెంపుకు కృషి

నవతెలంగాణ-రెబ్బెన

పిల్లల అభ్యసన ఫలితాల పెంపుకు కృషి చేయాలని రెబ్బెన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు విజయ రాణి అన్నారు. గురువారం కాంప్లెక్స్‌లోని ఎంపీపీఎస్ లక్మీపూర్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. రూమ్ టూ రీడ్ స్వచ్చంద సంస్థ అందించిన ఐఈసీ, లిటరసీ క్లౌడ్ పోస్టర్‌లు, జెండర్ రెస్పాన్సివ్ ఎడ్యుకేషన్ కరదీపికలను అందచేశారు. పిల్లలకూ జెండర్ ఈక్వాలిటీ గురించి వివరించారు. పిల్లల అభ్యసన ఫలితాలను పరిశీలించి ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగయ్య, ఉపాధ్యాయురాలు కవిత, పిల్లలు పాల్గొన్నారు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
శుక్రవారం | డిసెంబర్ 20, 2024 | www.navatelangana.com

కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన తహసీల్దార్

నవతెలంగాణ-జన్నారం



మండలంలోని చింతగూడ గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ రాజ మనోహర్ రెడ్డి పరిశీలించారు. గురువారం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి నిర్వాహకుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని సంచుల్లో నింపి త్వరగా గోదాములకు తరలించాలని సూచించారు. ధాన్యాన్ని తూకం వేయడంలో ఆలస్యం చేయకూడదన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ భానుచందర్, మాజీ సర్పంచ్ ఆరె.సిరీస్, పీఏసీఎస్ కార్యదర్శి రాజీరెడ్డి ఉన్నారు.

మండల సమస్యలపై సీఎంకు వినతి

నవతెలంగాణ-తాండూర్



బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు గురువారం సీఎం ఏనముల రేవంత్ రెడ్డిని హైదరాబాద్‌లో కలిసి మండలంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఇండోర్ స్టేడియం, మహాత్మా జ్యోతి పూలే బాలుర పాఠశాలకు సొంత భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలన్నారు. 30 ఏళ్లుగా సేవలందిస్తూ, ప్రస్తుతం ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్న తనకు రాష్ట్రంలో ఏదైనా నామినేటెడ్ పదవి ఇచ్చే విధంగా చూడాలని సూరం రవీందర్ రెడ్డి ముఖ్యమంత్రిని కోరారు. కార్యక్రమంలో పీసీసీ నాయకులు చిలుమల శంకర్, మండల అధ్యక్షుడు ఎండి ఈసా, మాజీ ఎంపీటీసీ సిరంగి శంకర్, బెల్లంపల్లి నియోజకవర్గ నాయకులున్నారు.

అమిత్ షా ప్రజలకు క్షమాపణ చెప్పాలి



జైపూర్ : చెన్నూర్‌లో అమిత్‌షా దిష్టిబొమ్మతో నిరసన తెలుపుతున్న సీపీఐ(ఎం) నాయకులు



మంచిర్యాల : అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దళిత సంఘాల నాయకులు

నవతెలంగాణ-జైపూర్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌ను అవమానపర్చే విధంగా మాట్లాడిన బీజేపీ కేంద్ర హోంమంత్రి అమిత్‌షా భారత ప్రజలకు క్షమాపణ చెప్పాలని సీపీఐ(ఎం) నాయకులు డిమాండ్ చేశారు. చెన్నూర్ నియోజకవర్గం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో గురువారం కేంద్ర హోంమంత్రి అమిత్‌షా దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఏరియా కమిటీ కార్యదర్శి బోడంకి చందు మాట్లాడుతూ అంబేద్కర్ పట్ల అవమానకరంగా మాట్లాడిన కేంద్ర మంత్రి అమిత్‌షాను వెంటనే భర్తరఫ్ చేయాలని, ఆయన అన్న మాటలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్‌ను అవమానపర్చే విధంగా పార్లమెంట్ పదేపదే మాట్లాడటం, అగ్రకుల దురాంగాహారంతో అవమానకంగా మాట్లాడుతున్న తీరును ఖండిస్తున్నామన్నారు. కేంద్రంలో అధికారాన్ని చేపట్టిన బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగం మీద దాడి చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారనే ప్రధాన మంత్రిగా మోడీ, హోంమంత్రిగా అమిత్‌షా పదవులు అనుభవిస్తున్న తీరును మర్చిపోయారని గుర్తుచేశారు. భారత ప్రజలకు అమిత్‌షా భేషరతుగా క్షమాపన చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మోహన్, పాయిరాల రాములు, ఉమారాణి, యామిని, తుమ్మ రేణుక, సత్యం పాల్గొన్నారు..

మంచిర్యాల : లోక్‌సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద గురువారం దళిత బహుజన సంఘాల నాయకులు అమీత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. భారతదేశంలో అందరూ స్వేచ్ఛగా, సమానత్వంగా, ప్రేమ పూర్వక వాతావరణంలో జీవించేందుకు కారణమైన భారత రాజ్యాంగాన్ని నిర్మించిన బాబా సాహెబ్ అంబేద్కర్‌ను అవమానించిన కేంద్ర మంత్రి అమిత్ షా తన మంత్రి పదవికి రాజీనామా చేసి భారతదేశ ప్రజలందరికి క్షమాపణ చెప్పాలన్నారు. కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దుర్గం సిద్ధార్థ రాంమూర్తి, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దూర్కే మోహన్, ఎమ్మార్పీఎస్ నాయకులు గొడిసెల దశరతం, మాల మహానాడు ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు జూపాక సుదీర్, దేవి సత్యం, ఎడ్ల కిష్టయ్య, గడ్డం సత్యం, సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్, దేవి, పోశంపుట్ట మధు పాల్గొన్నారు.

నస్పూర్ : పార్లమెంట్‌లో భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి అంబేద్కర్‌ను అవమానపరిచిన కేంద్ర హోంమంత్రి అమిత్ షాను భర్తరఫ్ చేయాలని, ఆయన మాటలు వెనక్కి తీసుకుని దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని ఎస్సీ, ఎస్టీ జర్నలిస్ట్ వర్కింగ్ అసోసియేషన్ మంచిర్యాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రేమ్ కుమార్, శ్రీధర్ డిమాండ్ చేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. పార్లమెంటులో పదే పదే అంబేద్కర్ గురించి మాట్లాడే బదులు దేవుణ్ణి ఏడుసార్లు స్మరించుకుంటే స్వర్గం చూస్తారని అగ్రకుల దురాహంకారంతో అంబేద్కర్ను అవమానపరిచే విధంగా మాట్లాడాటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.

జన్నారం : పార్లమెంట్‌లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను అవమానించే విధంగా మాట్లాడిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా తన పదవికి రాజీనామా చేసి దళిత సంఘాలకు క్షమాపణ చెప్పాలని, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు సిటీమల భరత్ కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించిన బీఆర్ అంబేద్కర్ అందరి వాడని, ఆయనను అవమానించిన అమిత్ షా రాజీనామా చేయాలన్నారు. ప్రతిపక్షాలకు సమాధానం చెప్పలేక కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఇలా అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. రాజ్యాంగబద్ధంగా పదవిని అనుభవిస్తూ అంబేద్కర్‌ను అవమానించడం సరికాదన్నారు. భారతదేశంలోని యావత్ దళిత సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు బోర్లకుంట ప్రభుదాస్, జాడి గంగాధర్, మామిడిపల్లి ఇందయ్య, దాముఖ కరుణాకర్, జునుగురి మల్లయ్య, రత్నం లక్ష్మణ్, దుర్గం నందయ్య, బీసీ సంఘ నాయకులు కే.నరసింహులు, దేవయ్య, ప్రభుదాస్, కొండకూరి రాజు, లక్ష్మీనారాయణ, దూమల్లా రమేష్, జంగం రవి, వివిధ కుల సంఘ, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.



నస్పూర్ : అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దళిత సంఘాల నాయకులు



జన్నారం : నిరసన తెలుపుతున్నఅంబేద్కర్ సంఘం నాయకులు

జ్యోతిబా పూలే గురుకులంలో మౌలిక వసతుల తనిఖీ



నవతెలంగాణ-తాండూర్

మండలంలోని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకులాన్ని గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య మౌలిక వసతులను తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో ప్రిన్సిపాల్ అందుబాటులో లేరు. స్థానికంగా ఉండాల్సిన ప్రిన్సిపాల్ వరంగల్ నుండి రాకపోకల ద్వారా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న విషయాన్ని గ్రహించిన డీఈఓ ఆగ్రహం వ్యక్తం చేశారు. డీఈఓ సందర్శన విషయాన్ని తెలుసుకున్న ప్రిన్సిపాల్ తన లీవ్‌లో ఉన్నట్లు బోధన సిబ్బందికి లేక ద్వారా తెలియజేశారు. జ్యోతిబా పూలే పాఠశాలలో వసతులు కరువై విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటుని విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక నాయకుల ఆక్షేపణలు కలెక్టర్ ఆదేశాలతో పాఠశాలలో అందుబాటులో ఉన్న గదుల సంఖ్య, మరుగుదొడ్ల స్నానపు గదులు కిచెన్ షెడ్ మొదలైన వాటిని పరిశీలించారు. అద్దె భవనంలో కొనసాగుతున్న ఈ పాఠశాలను సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహం తాండూర్‌కు షిఫ్ట్ చేయడానికి అవకాశాలను కూలంకషంగా పరిశీలించారు. జిల్లా విద్యాధికారి యాదయ్య మాట్లాడుతూ పరిశీలించిన అంశాలపై నివేదిక రూపొందించి కలెక్టర్‌కు అందిస్తామన్నారు. ఆయన వెంట ఎంఈఓ మల్లేశం, సమగ్ర శిక్ష క్వాలిటీ కోఆర్డినేటర్ సత్యనారాయణ మూర్తి, పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ మంజుల, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఎట్టకేలకు పున:ప్రారంభమైన ఎస్టీపీపీ క్యాంటీన్



నవతెలంగాణ-జైపూర్

జైపూర్ సింగరేణి థర్మల్ ప్లాంట్‌లో మూతబడిన క్యాంటీన్ ఎట్టకేలకు పున:ప్రారించారు. పవర్‌మేక్ కంపెనీ ఆధ్వర్యంలో ప్లాంట్ ఉద్యోగుల సౌకర్యార్థం క్యాంటీన్ గురువారం నుండి అందుబాటులోకి వచ్చింది. గతంలో ఉన్న క్యాంటీన్ నిర్వాహణలో నాణ్యతా లోపం అపరిశుభ్రత కారణంగా మూసివేశారు. ఈ క్రమంలో ఎస్టీపీపీలో క్యాంటీన్ ఏర్పాటుకు ఎన్నో ఒడిదొడుకులు ఎదురైనా తిరిగి ప్రారంభించుకున్నామని ప్లాంట్ ఎగ్జిగ్యూటీవ్ డైరెక్టర్ రాజశేఖర్ రావు అన్నారు. క్యాంటీన్ తిరిగి ప్రారంభించడం కోసం పవర్‌మేక్ కంపెనీ ఫుడ్ లైసెన్స్ కలిగిఉన్న ఎంతో మంది కాంట్రాక్టర్లను కలిసినా చివరిగా మాధవి గ్రాండ్ క్యాంటీన్ ఏర్పాటుకు ముందుకు రావడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మాధవి గ్రాండ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. క్యాంటీన్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్లాంట్ ఈడీ రాజశేఖర్ రావు పూజాలు చేసి పున:ప్రారంభించారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి

నవతెలంగాణ-జన్నారం



రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని హెడ్ కానిస్టేబుల్ దేవన్న అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ధర్మారం చౌరస్తాలో ప్రజలు, ఆటో డ్రైవర్లకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలతో ఆర్థిక నష్టం జరిగే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయనతో పాటు కానిస్టేబుల్స్ రమేశ్, చంద్రమౌళి, శేషరావు ఉన్నారు.

సింగరేణి దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పరిశీలన



నవతెలంగాణ-నస్పూర్

డిసెంబర్ 23న ప్రగతి మైదానంలో నిర్వహించే సింగరేణి దినోత్సవ వేడుకల ఏర్పాట్లను గురువారం జీఎం సూర్యనారాయణ పరిశీంచారు. ఈ సందర్భంగా జీఎం ప్రగతి మైదానంలో ఏర్పాటు చేసే స్టాల్స్ ఏర్పాటు చేసే ప్రదేశాన్ని పరిశీలించి సూచనలు చేశారు. అలాగే ప్రగతి మైదానం చుట్టూ నిర్మిస్తున్న వాకింగ్ ట్రాక్ పనులను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రగతి మైదానంలో నిర్వహించే సింగరేణి దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని, దానికి కావాల్సిన అన్ని పనులను అన్ని విభాగాల అధికారులు సంయుక్తంగా కలిసి నిర్వహించాలన్నారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు వేడుకల రోజున మౌళిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఓటూజీఎం సత్యనారాయణ, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు కే వెంకటేశ్వర్ రెడ్డి, డీజీఎంలు అరవింద రావు, చిరంజీవులు, డీజీఎం సివిల్ ఆనంద్ కుమార్, సెక్యూరిటీ అధికారి జక్కా రెడ్డి, సీనియర్ పీఓ కాంతారావు, ఐటీ ప్రోగ్రామర్ శ్రీనివాస్, సివిల్ ఇంజనీరింగ్ గుండె రావు పాల్గొన్నారు.

ఉనికి లేకుండా చేయడానికే కాంగ్రెస్‌లో చేరారు



నవతెలంగాణ-జన్నారం

బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జాన్సన్ నాయక్ వచ్చింది తన ఉనికి కోసం కాదని, కాంగ్రెస్ పార్టీ ఉనికి లేకుండా చేయడానికే వచ్చాడని ఆ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రం రాజారాం రెడ్డి మండిపడ్డారు. గురువారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రెండు రోజుల క్రితం జాన్సన్ నాయక్ కడెం ప్రాజెక్టు అధికారుల వద్దకు వెళ్లి ప్రాజెక్టు నుంచి యాసంగి పంటకు నీళ్లు ఎప్పుడు వదులుతారు, ఏ డిస్ట్రిబ్యూటర్ వరకు వదులుతారు, ప్రాజెక్టులో ఉన్న నీటి నీలువ ఎంత..? ఆరుతడి పంటలు వేసుకోమంటారా వరి సాగు చేసుకోమంటారా అని అధికారులను అడిగితే, ఆ విషయాలను పట్టుకొని కాంగ్రెస్ నాయకులు అతనికి అవగాహన లేదని ఎద్దేవా చేయడం సరికాదన్నారు. రైతులపై రాజకీయాలు చేయడం మానుకోవాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో యాసంగి పంటలో నీరు వదిలే ముందు అందరూ అధికారులతో రైతులతో ఎమ్మెల్యే సమావేశం పెట్టి నీటి నిల్వ ఎక్కడి వరకు వదలాలో ఎలాంటి పంటలు వేయాలో అని ముందుగానే రైతులకు సూచించేవారన్నారు. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎలాంటి సమావేశాలు పెట్టకుండా ప్రస్తుతం యాసంగిలో పంటలు వెయ్యాలా వద్దా అని రైతులు ఆందోళన చెందుతున్న తరుణంలో వారికి అవగాహన కల్పించేది పోయి ప్రతిపక్షాలపై దుమ్మెత్తి పోయడం తగదన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సుల్వా జనార్ధన్, మాజీ వైస్ ఎంపీపీ సుతారి వినయ్ కుమార్, అధికార ప్రతినిధి సిటిమల భరత్ కుమార్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు జాడి గంగాధర్, నాయకులు బోర్లకుంట ప్రభుదాస్ ఫజల్ ఖాన్, శ్రీనివాస్ గౌడ్ నర్సాగౌడ్, జును గురి మల్లయ్య, అల్లం నరేష్,రాగుల శంకర్ పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ రాష్ట్ర మేనేజర్‌గా సుధాకర్

నవతెలంగాణ-మంచిర్యాల

డిసెంబర్ 20 నుంచి 24 వరకు కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో జరిగే సీనియర్ నేషనల్స్ మెన్ అండ్ ఉమెన్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌సిప్ పోటీలలో పాల్గొనే రాష్ట్ర జట్టు మేనేజర్‌గా పుల్లూరి సుధాకర్ వ్యవహరించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ పుల్లెల గోపీచంద్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్‌గా జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. సుధాకర్ ఆల్ ఇండియా స్థాయిలో జరిగే సీనియర్ నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలలో మేనేజర్‌గా వ్యవహరిస్తున్నందుకు పుల్లూరు సుధాకర్‌ను జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ బాధ్యులు గాజుల ముఖేష్ గౌడ్, భాస్కర్ల వాసు, మీనారెడ్డి, సత్యపాల్ రెడ్డి, రమేష్ రెడ్డి, కృష్ణ అభినందించారు.

అతిథి అధ్యాపక పోస్ట్‌కు దరఖాస్తులు

నవతెలంగాణ-లక్షెట్టిపేట

లక్షెట్టిపేట తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల విద్యాలయంలో 5, 6, 7 తరగతుల విద్యార్థులకు బోధించటానికి టీజీటీ బయోలాజికల్ సైన్స్ పోస్ట్ కోసం ఎంఎస్సీ బొటని, జువాలజీ బీఈడీ, అర్హత ఉన్న మహిళా అభ్యర్థుల దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ రమా కళ్యాణి తెలిపారు. 21న ఒరిజినల్ సర్టిఫికెట్లు, రెండు సెట్ల జిరాక్స్ సర్టిఫికెట్లతో ఉదయం 10గంటలకు కళాశాలలో డెమోకు హాజరు కావాలన్నారు. ప్రతిభ కలిగిన వారిని ఎంపిక చేస్తామన్నారు. ఎంపికైన వారు సొసైటీ నియమనిబంధనల ప్రకారం పని చేయాల్సి ఉంటుందన్నారు.

ఈడబ్ల్యూఎస్ రద్దుకు సంతకాల సేకరణ

నవతెలంగాణ-మంచిర్యాల



ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలో గురువారం జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్థికపరమైన రిజర్వేషన్లు చెల్లవని సుప్రీంకోర్టు 1993లో ఇంద్రసహాని కేసులో తీర్పు ఉన్న కేంద్రం 2019లో 103వ రాజ్యాంగ సవరణ చేసి పది శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో అగ్రవర్ణాలకు పెద్దపీట వేయడం బీసీలకు తీవ్ర అన్యాయం చేయడమే అని స్పష్టం చేశారు. దేశంలో అత్యధిక శాతం ఉన్న బీసీలకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగంలో 11 శాతం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో 9శాతం రిజర్వేషన్ కల్పించి బీసీలపై వివక్ష చూపుతున్నారన్నారు. ఈబ్ల్యూఎస్ రిజర్వేషన్లు రద్దు చేసి బీసీలకు రావాల్సిన ప్రజాస్వామ్య వాట ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలకు గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి అక్కల రమేష్, గౌరవ అధ్యక్షులు కర్రె లచ్చన్న, సీనియర్ నాయకులు శాకాపురి భీమ్సేన్, మగిరి రాజన్న చారి, అంకం సతీష్, షేక్ సల్మాన్, జంగిల్ గట్టయ్య, మామిడిశెట్టి వెంకటేష్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటి నమూనా స్థల పరిశీలన



నవతెలంగాణ-జైపూర్

మండల కేంద్రంలో నిర్మించనున్న ఇందిరమ్మ ఇంటి నమూనా స్థలాన్ని అధికారులతో కలిసి హౌజింగ్ డీఈ మునేందర్ పరిశీలించారు. గురువారం మండల కేంద్రాన్ని సందర్శించిన ఆయన హౌజింగ్ ఏఈ ఇలాఖత్ ఖాన్, ఆర్ఐ స్రవంతితో కలిసి స్థలాన్ని పరిశీలించారు. మండల కేంద్రంలోని రైతువేదిక, క్రీడా ప్రాంగణం సమీపంలో ఇదివరకే గుర్తించిన అధికారులు ఇందిరమ్మ నమూనా ఇంటిని నిర్మించనున్నట్టు తెలిపారు. అదేవిధంగా గ్రామ పంచాయతీ పరిధి పెర్కవాడ సమీపంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే తీరును పరిశీలించారు. కాగా మండల పరిధిలో అందిన 1,742 దరఖాస్తులకు సంబంధించిన సర్వే ఈ నెల 31 లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించినట్టు తెలిపారు. సర్వేతో పాటు ఎప్పటికప్పుడు కంప్యూటరీకరణ చేపట్టాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారిని గుర్తించి వెంటనే నివేదికలు సమర్పించాలని కోరారు. అదేవిధంగా భీమారం గ్రామ పంచాయతీ పరిధి బోయవాడలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే తీరును ఎంపీడీఓ మధుసూదన్ పరిశీలించారు. నిక్కచ్చిగా సర్వే పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సతీష్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి క్రిష్ణమూర్తి పాల్గొన్నారు.

మాల మహానాడు నాయకుల ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ-జైపూర్



ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా తెలంగాణ మాలమహానాడు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో పాల్గొనకుండా సదరు నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. మండల పరిధి వివిధ గ్రామాలకు చెందిన మాల మహానాడు నాయకులను గురువారం ఉదయం పోలీసులు అరెస్ట్ చేయడం సరికాదని నియోజకవర్గం ఇన్‌చార్జి శీలం వెంకటేశం అన్నారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో శీలం వెంకటేశం, పండుగ రాజన్న, కుక్కల కిష్టయ్య, సురేష్, బదుగు రవి, శేఖర్, మహేశ్ ఉన్నారు.

జన్నారం : మండలంలోని పలు గ్రామాలకు చెందిన మాల మహానాడు నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఎస్సీ వర్గీకరణను నిలిపివేయాలని కోరుతూ మాల మహానాడు చలో అసెంబ్లీకి పిలుపునిచ్చింది. దీంతో వారిని అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఎస్సీ వర్గీకరణతో దళితులకు తీవ్ర నష్టం జరుగుతుందని, దాన్ని నిలిపివేయాలన్నారు. అరెస్ట్ అయిన వారిలో మాల మానాడు సంఘం జిల్లా నాయకులు జక్కుల సురేష్, దాముగా కరుణాకర్, మేకల మాణిక్యం, శ్రావణ్, భాగ్య రావు, డాక్టర్ బీఆర్ బెంజిమెన్, పద్మారావు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
శుక్రవారం | డిసెంబర్ 20, 2024 | www.navatelangana.com

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-నిర్మల్

జిల్లా కేంద్రంలోని మయూరి హోటల్ యజమాని శివాజీ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి గురువారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ మంత్రితో పాటు అల్లోల తిరుపతిరెడ్డి, అల్లోల మహేష్‌రెడ్డి, నాలం శ్రీనివాస్, కౌన్సిలర్ శ్రీధర్, గజంధర్ కౌన్సిలర్, శ్రీకాంత్ యాదవ్, వినయ్, రమేష్, శ్రీధర్, రాఘవేంద్ర, సంజీవ్, యువరాజ్, అనుముల భాస్కర్ ఉన్నారు.



జామ పండ్లు అమ్మి ఉద్యోగుల నిరసన

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

సమగ్ర శిక్ష ఉద్యోగ, ఉపాధ్యాయుల డిమాండ్లను నెరవేర్చాలని నిరసిస్తూ నిర్మల్ ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె గురువారం నాటికి పదో రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా ఉద్యోగ ఉపాధ్యాయులు జామ పండ్లను అమ్మి నిరసన వ్యక్తం చేశారు. ఉద్యోగ భద్రత లేక చాలీచాలని వేతనాలతో పది రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ డిమాండ్లను పరిష్కరించాలని వారు కోరారు.



వసతి గృహాల అధికారుల సంఘం నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తెలంగాణ వసతి గృహాల అధికారుల సంఘం సమావేశాన్ని గురువారం ఆదిలాబాద్ టీఎన్జీఓ భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా టీఎన్జీఓ జిల్లా అధ్యక్షుడు సంద అశోక్ నిర్వహించారు. సంఘం జిల్లా నూతన అధ్యక్షుడిగా నరసింహులు, సెక్రటరీ శ్రీనివాస్, అసోసియేట్ ప్రెసిడెంట్ ఎస్.కె పర్వేజ్, వైస్ ప్రెసిడెంట్లుగా బి.రవీందర్, గంగాదేవి, రాధా, జాయింట్ సెక్రటరీగా దేవన్న, రోహిత్, సంధ్య, కోశాధికారిగా చిన్నయ్య, ఆర్గనైజేషన్ సెక్రటరీగా శ్యాంసుందర్, పబ్లిక్ సెక్రటరీగా రాథోడ్ అనిల్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ రవీందర్, నగేష్, శ్రీవాణిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులకు నియామక పత్రాలను అందజేసి, శాలువాలతో సత్కరించారు. వసతి గృహాల అధికారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీఓ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.నవీన్ కుమార్, ఓంప్రసాద్, శివకుమార్, సుజాత, దత్తు, జిల్లా వసతి గృహ అధికారుల ఉద్యోగులు పాల్గొన్నారు.

విద్యార్థులు మేధస్సును పెంచుకోవాలి

- ఎంఈఓ అంకం ప్రేమ్‌సాగర్



నవతెలంగాణ-ఖానాపూర్

విద్యార్థులు చిన్నప్పటినుండి పోటీ పరీక్షల్లో పాల్గొని, తమ మేధస్సును పెంపొందించుకోవాలని ఎంఈఓ అంకం ప్రేమ్‌సాగర్ అన్నారు. గురువారం ఖానాపూర్ మండలంలోని సత్తెనపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నేటి సమాజానికి అనుకూలంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశం అంతర్జాతీయ స్థాయిలో ముందుంచుటకు మేధావులే కారణమని అన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. ఎలాంటి సమాజ వ్యతిరేక పనులకు లోను కాకుండా విద్య పట్ల శ్రద్ధ కనబరచాలని అన్నారు. ప్రతి కాంపిటెటివ్ పరీక్షల్లో పాల్గొని, పాఠశాలకు మంచి పేరు తేవాలని, ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. సత్యసాయి ట్రస్ట్ సీనియర్ సభ్యులు చింతపండు సత్తయ్య మాట్లాడుతూ గత సెప్టెంబర్ నెలలో సత్యసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో క్షమించుట అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించగా, ముగ్గురు విద్యార్థులు గెలుపొందారని మొదటి బహుమతి స్పందన, రెండో బహుమతి వర్షాగౌడ్, మూడో బహుమతి అనితగౌడ్‌లకు ఆయన బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వాల్గోట్ శ్రీనివాస్, ఆర్.శంకర్, కే.కిష్టయ్య, రాజేందర్, గీతారాణి, సుజాత ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటు పడాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పర్యావరణ హితమైన వాటిని వాడుతూ పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్ రాష్ట్ర కోఆర్డినేటర్ విద్యాసాగర్ అన్నారు. ఎన్సీసీ ఆధ్వర్యంలో ఆయా పాఠశాల విద్యార్థులకు గురువారం డైట్ కళాశాలలో ఇకో ఫ్రెండ్లీ సోప్, లిక్విడ్, డిష్ బార్లను ఎలా తయారు చేయాలో అవగాహన కల్పించారు. టెక్నికల్ సిబ్బంది కార్తీక్ సబ్బులు తయారు చేసే విధానం గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్ స్టేట్ కోఆర్డినేటర్ విద్యాసాగర్ మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్‌లో లభించే రసాయనిక సబ్బుల కారణంగా ఎన్నో చర్మ వ్యాధులు వస్తాయన్నారు. మనుషులతో పాటు పర్యావరణాన్ని హని కలిగించే సబ్బుల స్థానంలో ఇకో ఫ్రెండ్లీ విధానంతో తయారు చేసిన సబ్బులను వినియోగించాలని సూచించారు.ప్రతి స్కూల్ నుంచి ముగ్గురు చొప్పున విద్యార్థులను ఎంపిక చేసి శిక్షణ ఇస్తున్నామన్నారు. విద్యార్థులు ఇక్కడ నేర్చుకున్న వాటిని స్కూళ్లలో మిగిత విద్యార్థులకు తెలియజేయాలని సూచించారు. సబ్బులతో పాటు హ్యాండ్ వాష్ లిక్విడ్ తయారు నేర్చుకుంటే ఇది చిన్న పరిశ్రమల ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా కూడా లాభం పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ అర్బన్, రూరల్ ఎంఈఓలు సోమయ్య, కంటె నర్సయ్య. డైట్ వైస్ ప్రిన్సిపల్ కిరణ్ కుమార్, భరంపూర్ పీజీహెచ్ఎం ప్రత్యూషా, ఎన్సీసీ గైడ్ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఇంటింటి ఇందిరమ్మ సర్వే



నవతెలంగాణ-ఉట్నూర్

ఉట్నూర్‌లోని బోయవాడ గ్రామంలో గురువారం ఇందిరమ్మ ఇంటింటా సర్వే నిర్వహించారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు ప్రతి ఒక్క కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలనే ఉద్యేశంతో సర్వే చేపడుతున్నట్టు మండలాధ్యక్షుడు కయ్యూం అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓ శంకర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు అబ్దుల్ కయ్యూం, బిరుదుల లాజర్, మూతి గంగాధర్, గ్రామపంచాయతీ సిబ్బంది, పోడేటి రాజన్న దాకూరి అరుణ్, పోడేటి ప్రదీప్ పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

ఈ నెల 20న సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు నిర్మల్ బస్ డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి తెలిపారు. బస్సుల సమయ పాలన, అదనపు ట్రిప్పుల గురించి ఎమైనా సమస్యలు ఉంటే నేరుగా డిపో మేనేజర్‌తో మాట్లాడాలని, సమస్యలకు ఫోన్ నెంబర్ 9959226003కు సంప్రదించాలన్నారు.

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా



నవతెలంగాణ-తాంసి

చెడు అలవాట్లకు దూరంగా ఉండి, ఆరోగ్య అలవాట్లను అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. గురువారం భీంపూర్ మండలంలోని ఇందూర్‌పల్లి గ్రామస్తులకు ఇండియన్ డెంటల్ అసోషియేషన్ ఆధ్వర్యంలో రగ్గులు, స్వెట్టర్లు, మఫ్లర్‌లను పంపిణీ చేశారు. అంతకుముందు ఇందూర్‌పల్లి గ్రామానికి కలెక్టర్ మొదటిసారిగా వచ్చినందున గ్రామస్తులు సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా స్వాగతం పలికారు. అంగన్‌వాడీ చిన్నారులకు ఏకరూప దుస్తులు, గ్రామస్తులకు రగ్గులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ఆదిలాబాద్ జిల్లాలో చలి తీవ్రత అధికంగా ఉందని, ఉత్తరాది నుంచి వీస్తున్న చలిగాలులతో చలి తీవ్రత పెరిగిందని, అల్పపీడన ద్రోణి తీరం దాటడంతో కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయని అన్నారు. కొద్దిరోజుల పాటు చలి తీవ్రత ఇలాగే ఉండబోతుందని వాతావరణ శాఖ ప్రకటించిందని తెలిపారు. దట్టంగా కమ్మేసే పొగ మంచు, అతి శీతల పవనాల నేపథ్యంలో వృద్ధులు, పిల్లలు జాగ్రత్తగా ఉండాలని, అత్యవసరమైతేనే బయటకు రావాలని, శీతాకాలంలో వచ్చే ఆనారోగ్య సమస్యల నుంచి రక్షించుకోవాలని గ్రామస్తులను కోరారు. అర్లి(టి) గ్రామంలో 8 డిగ్రీలు ఉందని తెలిపారు. గ్రామస్తులు మంచి అలవాట్లను అలవర్చుకొని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, పొగాకు, తంబాకు, గుట్కా లాంటివి తిని ఆరోగ్యాన్ని పాడుచేసుకోవద్దని, అలాంటి వాటికి దూరంగా ఉండాలని, గ్రామస్తులంతా ఒకటిగా ఉండి ఆరోగ్య గ్రామంగా తీర్చిదిద్దాలని అన్నారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని, అందుకు గ్రామంలో ఉన్న సమస్యలపై ప్రతిపాదనలు పంపాలని ఎంపీడీఓ గోపాలకృష్ణరెడ్డిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ నరేందర్ రాథోడ్, ఇండియన్ డెంటల్ అసోసియేషన్ అధ్యక్షులు సమీయుద్దీన్, మాజీ జెడ్పీటీసీ సుధాకర్, మెడికల్ ఆఫీసర్లు, తహసీల్దార్ నలందప్రియ, గ్రామ పటేల్ దాదారావు పాల్గొన్నారు.

సుశీలాగోపాలన్ స్ఫూర్తితో సమస్యలపై పోరాడుతాం

- ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆశాలత
- ఐద్వా ఆధ్వర్యంలో సుశీలాగోపాలన్ వర్ధంతి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

సుశీలాగోపాలన్ స్ఫూర్తితో మహిళ సమస్యలపై పోరాడుతామని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆశాలత అన్నారు. గురువారం పట్టణంలోని సుందరయ్య భవనంలో ఐద్వా ఆధ్వర్యంలో సుశీలా గోపాలన్ 23వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆశాలత పూలమాల వేసి నివాళులర్పించి, అనంతరం ఆమె మాట్లాడారు. సుశీలాగోపాలన్ కేరళ చిరయింకిల్ 1991 నుంచి మూడుసార్లు పార్లమెంటు సభ్యురాలుగా ఎన్నికయ్యారన్నారు. కొన్ని సంవత్సరాలు కేరళ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నారని, ముహమ్మాలోని చీరప్పంచిర అనే ప్రసిద్ధ కలరి కుటుంబంలో జన్మించిన ఆమె అలప్పుజా త్రివేంద్రంలో విద్యాభ్యాసం చేసి కమ్యూనిస్టు పార్టీలో చేరారని తెలిపారు. ఆమె 1952లో పార్టీ అనుభవజ్ఞుల్లో ఒకరైన ఎకె.గోపాలన్‌ను వివాహం చేసుకుందని, ఆయన అజ్ఞాతంలో ఉన్న సంవత్సరాల్లో ఆమె కలుసుకున్నారన్నారు. ఉద్యమ నిర్మాణంలో మహిళా అభ్యున్నతి కోసం వివక్షకు వ్యతిరేకంగా పోరాటం నిర్వహించిన దాంట్లో సమానత్వం కోసం బాధ్యతలు నిర్వహించిన అతికొద్ది మంది మహిళల్లో ఆమె ఒకరని గుర్తు చేశారు. కేరళలోని ఎల్‌డిఎఫ్ క్యాబినెట్‌లలో ఆమె మంత్రిగా ఉన్నారన్నారు. ఆమె చివరి కాలంలో పరిశ్రమలు, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్నారని మహిళలపై వివక్షకు వ్యతిరేకంగా కృషి చేశారన్నారు. మహిళా హక్కుల సాధనకోసం పోరాటం నిర్వహించడమే ఆమెకు నిజమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కోవే శకుంతల, లంక జమున, నాయకులు ప్రభావతి, మంజుల, పంచపూల, విజయ, ఆరిఫా, లలిత పాల్గొన్నారు.

రెండో రోజు కొనసాగిన సీఎం కప్ పోటీలు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

రాష్ట్ర ప్రభుత్వం యువతను ప్రోత్సహించే ఉద్దేశంతో నిర్వహిస్తున్న సీఎం కప్ జిల్లా స్థాయి పోటీలు జిల్లా కేంద్రంలోని గిరిజన క్రీడా పాఠశాల మైదానంలో రెండవ రోజు కొనసాగాయి. రెండో రోజు పోటీలను జిల్లా యువజన క్రీడల అధికారిని రమాదేవి, ఏసీఎంఓ ఉద్దవ్, జిల్లా గిరిజన క్రీడల అధికారి మీనారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా యువత ఉత్తమ ప్రతిభ కనబరిచిన స్థాయిలో రాణించాలన్నారు. జిల్లాలో క్రీడల అభివృద్ధి కోసం అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నిర్వాహకులు మాట్లాడుతూ రెండో రోజు 15 మండలాలు రెండు మున్సిపాలిటీల నుండి దాదాపు 700 మంది క్రీడాకారులు హాజరైనట్టు తెలిపారు. క్రీడా పోటీల నిర్వహణకు 60 మంది వ్యాయామ ఉపాధ్యాయులు పని చేస్తున్నారు. మూడు రోజులు సాగనున్న సీఎం కప్ జిల్లా స్థాయి పోటీలు రెండవ రోజులో భాగంగా బాలుర కబడ్డీ, ఖోఖో, బాల బాలికలకు హ్యాండ్ బాల్, అత్యపత్య, నెట్ బాల్ క్రీడలు నిర్వహించారు. ఏటీడీఓ చిరంజవి, గిరిజన క్రీడా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగు, పేట సెక్రటరీ కృష్ణమూర్తి, ఎస్జిఎఫ్ సెక్రటరీ వెంకటేష్, కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ ధర్మారావు, క్రీడా పాఠశాల శిక్షకులు విద్యాసాగర్, అరవింద్, తిరుమల్, రవి, జిల్లాలోని వ్యాయమ ఉపాధ్యాయులు సాంబశివరావు, మధుసూదన్, విద్యాసాగర్, రమేష్, రాజమల్లు, వసీం, జితేందర్, రాకేష్, కిరణ్, సాయి పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌టౌన్ : గ్రామీణ క్రీడాకారులతో పాటు క్రీడలను మరింత ప్రోత్సహించేందుకు సీఎం కప్ పోటీలు ఎంతో దోహదం చేస్తాయని ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలూరి గోవర్ధన్ రెడ్డి అన్నారు. ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడ పోటీలు కొనసాగుతున్నాయి. గురువారం హాకీ, కరాటే, జూడో, టెబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్ పోటీలను ఆయన ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడాల్లో రాణించాలన్నారు. ఈ సందర్భంగా ఓలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలూరి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలను అభివృద్ధి చేసేందుకు సీఎం ప్రత్యేక కృషి చేస్తున్నారన్నారు. జిల్లా స్థాయిలో ఆయా విభాగాల్లో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయిలో మెడల్స్ సాధించాలని కోరారు. గతంలో ఖోఖోలో రాష్ట్రలో మూడో స్థానం వచ్చిందన్నారు. ఆ స్థానం మరింత మెరుగు పరిచేలా క్రీడాకారులు కృషి చేయాలన్నారు. అదే విధంగా సీఎం కప్ పోటీల్లో భాగంగా జిల్లాలో తొలిసారిగా సైకిలింగ్ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నుంచి శుక్రవారం ఉదయం సైకిలింగ్ పోటీలు ప్రారంభమవుతాయని, ఔత్సాహికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో డీవైఎస్ఓ వెంకటేశ్వర్లు, గిరిజన క్రీడాలాభివృద్ధి అధికారి పార్థసారథి, కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాష్ట్రపాల్, కోచ్‌లు, పీఈటీలు, పీడీలు పాల్గొన్నారు.

ట్రాన్స్‌జెండర్లు గౌరవప్రదంగా వైద్య సేవలను పొందాలి



నవతెలంగాణ-నిర్మల్

ట్రాన్స్ జెండర్లు గౌరవప్రదంగా వైద్య సేవలను పొందాలని జిల్లా స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో ట్రాన్స్‌జెండర్‌ల ప్రత్యేక మైత్రి క్లినిక్‌ను అధికారులు, ట్రాన్స్‌జెండర్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ట్రాన్స్‌జెండర్ వివక్షరహిత వైద్య సేవలను పొందేందుకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మైత్రి క్లినిక్లను ఏర్పాటు చేసిందన్నారు. ట్రాన్స్ జెండర్లందరూ ఈ మైత్రి క్లినిక్‌ల ద్వారా తమ గుర్తింపు కార్డులతో వైద్య సదుపాయాలని పొందవచ్చునని తెలిపారు. ప్రతి ఒక ట్రాన్స్‌జెండర్ తమ గుర్తింపు కార్డును పొంది, ప్రభుత్వం అందించు అన్ని రకాల లబ్ది పొందాలన్నారు. ఈ గుర్తింపు కార్డులను పొందేందుకై ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేస్తామన్నారు. ట్రాన్స్ జెండర్‌లకు ఏవైనా ఇబ్బందులు తలెత్తితే 155326 హెల్ప్ లైన్ నెంబర్‌ను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ రాజేందర్, నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ సోమ భీమ్‌రెడ్డి, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి పర్యవేక్షకులు గోపాల్‌సింగ్, నిర్మల్ సీడీపీఓ నాగమణి, ఏసీడీపీఓ నాగలక్ష్మి, ట్రాన్స్ జెండర్లు, వైద్యశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సీఆర్టీల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-ఉట్నూర్

గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న సీఆర్టీలకు మినిమం టైం స్కేల్ వర్తింపజేయాలని, టీఎస్‌యూటీఎఫ్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు కె.కిష్టన్న, ప్రధాన కార్యదర్శి వి.అశోక్ డిమాండ్ చేశారు. గురువారం ఉట్నూర్ కేంద్రంలో గత 4 రోజులుగా నిర్వహిస్తున్న సీఆర్టీల నిరవధిక సమ్మె శిబిరాన్ని సందర్శించి వారు మాట్లాడారు. గత 20 సంవత్సరాలుగా సీఆర్టీలు శ్రమ దోపిడికి గురవుతున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రెండు వేల మంది సీఆర్టీలు ఉంటే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 12 వందల మంది పనిచేస్తున్నారు. వారికి మినిమం టైం స్కేల్ వర్తింపజేయాలని, సమ్మెను విరమింపజేసేదిశగా ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు ఎ.స్వామి, ఎ.ఇస్తారి, కుమ్ర శ్రీనివాస్, కె.గణేష్, ఉట్నూర్ మండల బాధ్యులు ఎ.జంగు, చవాన్ రవీందర్ పాల్గొన్నారు.

సమ్మెకు సంఘీభావం తెలిపిన ఉపాధ్యాయ సంఘం నాయకులు



నవతెలంగాణ-ఉట్నూర్

గిరిజన ఆశ్రమ పాఠశాలల సీఆర్టీలు ఐటీడీఏ ఎదుట చేపట్టిన సమ్మె గురువారం నాటికి నాలుగో రోజుకు చేరుకుంది. అందులో భాగంగా సీఆర్టీలకు ఎస్టీయూటీఎస్, టీపీయూఎస్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా టీపీయూఎస్ జిల్లా అధ్యక్షులు సునీల్ చవాన్, ఎస్‌టీయూ సంఘం జిల్లా అధ్యక్షులు మూగ శ్రీనివాస్ మాట్లాడారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు విద్యానందిస్తున్న సీఆర్టీల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, టీపీయూఎస్ నాయకులు అంబాజీ, ఉపేందర్, రవి, రాజ్‌కుమార్, సీఆర్టీ ఉపాధ్యాయులు, మహిళలు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.విలాస్



నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.విలాస్ అన్నారు. గురువారం సీపీఐ నిర్మల్ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్ట్ పార్టీ దేశంలోనే మొదటి రాజకీయ పార్టీ అన్నారు. దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం, సమ సమాజ స్థాపన, హక్కుల కోసం పోరాడిందని అన్నారు. నిజాం హైదరాబాద్ రాష్ట్రాన్ని భారత్‌లో విలీనం కొరకు 4000 మంది కమ్యూనిస్టులు ప్రాణాలు అర్పించారన్నారు. కమ్యూనిస్టులు సమాజంలో లేకుంటే న్యాయం జరగదన్నారు. ఈనెల 26న జిల్లా కేంద్రంలో సీపీఐ శత ఆవిర్భావ దినోత్సవాలు ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్ఎన్‌రెడ్డి, భూక్యా రమేష్ నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

రెండో బెటాలియన్ డీఎస్పీకి సన్మానం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

ఆదిలాబాద్ రూరల్ మండలంలోని యాపల్‌గూడ రెండో బెటాలియన్ డీఎస్పీని రఘునాథ్‌చౌహన్‌ను దివ్యశ్రీ ఫౌండేషన్ చైర్మెన్ ధారావత్ ప్రవీణ్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. వీరితో పాటు దివ్యశ్రీ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

గిరిజనులకు బ్లాంకెట్ల పంపిణీ



నవతెలంగాణ-ఆసిఫాబాద్

చలి తీవ్రత పెరిగిన నేపథ్యంలో మాజీ జెడ్పీటీసీ అరిగెల నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ మల్లికార్జున్‌తో కలిసి గిరిజనులకు బ్లాంకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో చలి తీవ్రత ఒక్కసారిగా పెరిగిందని దీంతో వారు పడుతున్న ఇబ్బందులు గుర్తించి పేద గిరిజనులకు తన వంతు సహాయం చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మంగ పెంటయ్య, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

గ్రంథాలయ స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్



జిల్లాలోని గ్రంథాలయాల్లో పని చేస్తున్న స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా నాయకులు సలీం కోరారు. జిల్లా గ్రంథాలయ ప్రత్యేక అధికారి అదనపు కలెక్టర్ దీపక్ తివారికి వినతిపత్రం అందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.60 వేతనం నుండి పనిచేస్తున్న గుర్తింపు లేకపోవడం బాధాకరమన్నారు. నిత్యావసర ధరలు పెరిగి అతి తక్కువ వేతనాలతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా తమకు కనీస వేతనం రూ.15,600 చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రంథాలయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వం తమ సమస్యల పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రామయ్య, రాజారాం, అశోక్, సురేష్, ప్రేమ్‌సాగర్, బూదన్న, రాజన్న, అరుణ పాల్గొన్నారు.

ఫోక్సో కేసులో ఒకరికి జైలు

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

చాత గ్రామానికి చెందిన ఐనవేని నర్సయ్య అలియాస్ నరేష్‌కు న్యాయ మూర్తి ఏ.కర్ణకుమార్ నాలుగేళ్ల జైలుతో పాటు రూ.1000 జరిమానా విధిస్తూ గురువారం తీర్పు వెల్లడించారు. వివరాల్లోకి వెళితే చాతా గ్రామానికి చెందిన ఐనవేని నర్సయ్య 18 జూలై 2021న బాలికను అదే గ్రామానికి చెందిన అబ్బు అనే వ్యక్తి ఇంట్లోకి లాక్కెళ్లి తలుపులు వేసి లైంగికదాడికి యత్నించాడు. ఆమె కేకలు వేయడంతో అబ్బు తలుపులు బద్దలుకొట్టి నేరస్తుడిని పట్టుకున్నాడు. బాలిక ఇంటికెళ్లి జరిగిందంతా తండ్రితో చెప్పింది. బాధితురాలి తండ్రి కుబీర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై ఉమేష్ కేసు నమోదు చేశారు. ఎస్సై ప్రభాకర్ రెడ్డి నేరస్తుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు, సాక్షాదారులతో నిందితుడిని కోర్టులో హాజరుపరిచారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ వై.విశ్వాష్ రెడ్డి సాక్షులను కోర్టులో ప్రవేశ పెట్టగా, నేరం రుజువు కావడంతో జిల్లా న్యాయమూర్తి నిందితుడికి పై శిక్షను విధించినట్లు ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. ప్యాసికూటర్ విశ్వాస్ రెడ్డి, అప్పటి ఇన్వెస్టిగేషన్ అధికారులను, ఐపీఎస్ అవినాష్ కుమార్, సీఐ సైలు, ఎస్ఐ రవీందర్, కోర్టు డ్యూటీ ఆఫీసర్ లక్ష్మినారాయ, శ్రీనివాస్ హెడ్ కానిస్టేబుల్‌లను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

ఆదర్శ పాఠశాలలో నెట్ బాల్ ఎంపిక పోటీలు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

సీఎం కప్ క్రీడల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో బాలురు బాలికలకు నిర్వహించిన నెట్ బాల్ జిల్లాస్థాయి పోటీలను జిల్లా యువజన క్రీడల అధికారిని రమాదేవి, నెట్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అలీబిన్ అహ్మద్, జిల్లా గిరిజన క్రీడల అధికారి మీనారెడ్డి, ఎస్జీఎఫ్ సెక్రెటరీ వెంకటేశం పాఠశాల ప్రిన్సిపాల్ మహేశ్వర్ ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో నెట్ బాల్ క్రీడలు అభివృద్ధి చేసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలిపారు. జిల్లాస్థాయిలో రాణించినవారు రాష్ట్రస్థాయిలో జిల్లాకు పేరు తీసుకురావాలన్నారు. కన్వీనర్ తిరుపతి వివరాలు వెల్లడిస్తూ జిల్లాలోని ఆసిఫాబాద్, కాగజ్‌నగర్, కౌటాల, రెబ్బెన మండలాలకు చెందిన 150 మంది క్రీడాకారులు పాల్గొనగా బాలుర విభాగంలో మొదటి స్థానం ఆసిఫాబాద్, రెండవ స్థానం రెబ్బెన, బాలికల విభాగంలో మొదటి స్థానం ఆసిఫాబాద్, రెండవ స్థానం కాగజ్‌నగర్ సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.

అమిత్ షా దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-బోథ్

అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో మండలంలోని సోనాల గ్రామంలో గురువారం కేంద్ర హోం శాఖ మంత్రి దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. పార్లమెంట్‌లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వాక్యాలు చేసినందుకు నిరసనగా అనుచిత వ్యాఖ్యలు చేయడమంటే భారత రాజ్యాంగాన్ని, దేశ ప్రజలను అగౌర పరచడమేనని అన్నారు. దేశ ప్రజలకు అమిత్‌షా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అదే విధంగా కేంద్ర కేబినెట్ నుండి అమిత్ షాను తొలగించి కేసు నమోదు చేసి జైలుకు పంపించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతానని హెచ్చరించారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు భగత్ ప్రవీణ్, మాజీ అధ్యక్షుడు బత్తుల రమేష్, నాయకులు మద్దెల మహేష్, భీమ్రావు పాటిల్ , సోన్న హరీష్, అమత్ రావు పాటిల్, పంచాక్షరి, ప్రభాకర్, సోమన్న, నరేష్, శేఖర్, కిరణ్, పాల్గొన్నారు.

దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి

పార్లమెంట్‌లో రాజ్యాంగం పై చర్చలో భాగంగా చట్టసభలసాక్షిగా పదేపదే అంబేద్కర్ పేరును తలుస్తూ కించపరిచే విధంగా మాట్లాడిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి పసుల చంటి డిమాండ్ చేశారు. గురువారం స్థానికంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారానే కేంద్ర హోం మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని, అటువంటి రాజ్యాంగ నిర్మాతను తలిస్తే ఏమొస్తుందంటూ అవమానపరిచారన్నారు. చట్టసభలకు ఎన్నికయ్యేటప్పుడు అదే రాజ్యాంగంపై ప్రమాణం చేశారని గుర్తు చేశారు. చట్టసభలో స్వర్గ, నరకాలకు సంబంధించిన హేతుబద్ధత లేదని, హేతుబద్ధతలేని విషయాలను పదేపదే దేశ ప్రజల మెదల్లో చొప్పించేలా వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకొని భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కి, సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

పరీక్ష ఫీజు గడువులోగా చెల్లించాలి

నవతెలంగాణ-కాగజ్‌నగర్

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీలో 2015, 2016 లేదా ఆ లోపు అడ్మిషన్ తీసుకున్న మరియు పరీక్షలో ఫెయిల్ అయిన పూర్వ నాన్ సెమిస్టర్ విద్యార్థులు అపరాధ రుసుము లేకుండా పరీక్ష ఫీజును ఈ నెల 30లోగా చెల్లించాలని కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి, కో ఆర్డినేటర్ తూడూరు దత్తాత్రేయ ఒక ప్రకటనలో తెలిపారు. రూ. 500 అపరాధ రుసుముతో జనవరి 4వ తేదీ వరకు చెల్లించవచ్చని, సైన్ విద్యార్థులు ప్రాక్టికల్ ఫీజును అదనంగా చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 9494314314, 9866398678, 7382929651 నెంబర్‌లలో సంప్రదించాలని సూచించారు.

మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం పెట్టాలి

నవతెలంగాణ-రెబ్బెన

విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని డీఈఓ యాదయ్య అన్నారు. గురువారం జిల్లా పరిషత్ సెకండరి పాఠశాల, కేజీబీవీ గంగాపూర్‌ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. వంటగదిని సామాగ్రిని భద్రపరిచిన రూములను తనిఖీ చేశారు.

తాత్కాలిక మెరిట్ జాబితాపై అభ్యంతరాల స్వీకరణ

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలోని కేజీబీవీ, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న అకౌంటెంట్, ఏఎన్ఎం పోస్టులకు సంబంధించి తాత్కాలిక మెరిట్ జాబితాలపై అభ్యంతరాలు స్వీకరిస్తున్నట్లు జిల్లా విద్యాధికారి యాదయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జాబితాను నేడు డీఈఓ కార్యాలయంలో ప్రదర్శించనున్నామని, అభ్యంతరాలను రేపు సాయంత్రం ఐదు గంటలకు తెలియజేయాలన్నారు.

నేర ప్రవృత్తికి దూరంగా ఉండాలి : జడ్జి





నవతెలంగాణ-ఆసిఫాబాద్

సత్ప్రవర్తనతో నేర ప్రవత్తికి దూరంగా ఉండాలని ఆసిఫాబాద్ జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కన్వీనర్ యువరాజ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రత్యేక సబ్ జైల్‌లో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సుకు జైల్ సూపరింటెండెంట్ ప్రేమ్‌కుమార్‌తో కలిసి హాజరై ఖైదీలకు అవగాహన కల్పించారు. అంతకు ముందు జైలు ఆవరణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖైదీలు నేర ప్రవత్తిని వీడి సత్ప్రవర్తనతో ప్రశాంతమైన జీవనం గడపాలని అన్నారు. తెలిసో తెలియకో క్షణికావేశంలో తప్పులు చేసి జైలులో ఉన్నవారు, న్యాయవాదిని నియమించుకునే స్థోమత లేనివారు న్యాయ సేవాధికార సంస్థ నుండి ఉచిత న్యాయ సహాయాన్ని పొందవచ్చన్నారు. ప్రతిరోజు ధ్యానం చేస్తూ సత్ప్రవర్తనతో దైవం పట్ల భక్తి భావం కలిగి ఉండాలని సూచించారు. ఖైదీల ఆరోగ్య పరిస్థితులపై ప్రత్యేక దష్టి సారిస్తూ తగిన వైద్య సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిలర్ వెంకటేశ్వర్, న్యాయవాదులు చరణ్, ధీరజ్, పారా లీగల్ వాలంటరీ జయరాజ్, జైలు అధికారులు పాల్గొన్నారు.

కేసుల నుండి తప్పించుకోవడానికి ఆత్మహత్యాయత్నం



నవతెలంగాణ-మందమర్రి

కేసుల నుండి తప్పించుకోవడానికి, పోలీసుల మనోధైర్యాన్ని దెబ్బతీయడానికి ఆత్మహత్య ప్రయత్నం చేసినట్టు ఎస్సై రాజశేఖర్ తెలిపారు. ఎస్సై వివరాల ప్రకారం. గురువారం పట్టణానికి చెందిన నలుగురు యువకులు సూపర్‌వాస్మోల్ తాగి ఆత్మహత్యకు యత్నించారు. నవంబర్ నెలలో కొంత మందితో కలిసి నలుగురు యువకులు సింగరేణి కేకే 1 గని వద్ద ఇనుపసామాను దొంగతనాకి వెళ్లి అడ్డుకోబోయిన సింగరేణి సెక్యూరిటీపై దాడి చేసి పారిపోయారు. అధికారుల ఫిర్యాదుపై నేర చరిత్ర గల ఆరుగురు వ్యక్తులను పట్టుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కి తరలించారు. మరో ముగ్గురు పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. గురువారం ఆత్మహత్యకి యత్నించిన నలుగురు ఇది వరకే నేరాలు చేసినట్టు విచారణలో తేలిందన్నారు. ఈ నలుగురు తదుపరి కేసుల నుండి తప్పించుకోవడానికి, పోలీసుల మనోధైర్యాన్ని దెబ్బతీయడానికి ఈ విధంగా చేశారన్నారు. వీరిని ఎలాంటి వేధింపులకు గురిచేయలేదన్నారు. ఈ నలుగురిపై మందమర్రి, కాసిపేట, రామకృష్ణాపూర్, మంచిర్యాల పోలీస్ స్టేషన్‌లలో పలు కేసులు ఉన్నట్టు, ఆవుల షారుక్‌పై 4, మేస్రం రాజు 7, బామండ్ల శివ 3, సెగ్గం అజయ్ కుమార్‌పై 3 కేసులు ఉన్నాయని వివరించారు.

పదో రోజు పాటల రూపంలో నిరసన

నవతెలంగాణ-ఆసిఫాబాద్



సమగ్ర శిక్ష ఉద్యోగుల క్రమబద్ధీకరణ కోసం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ఎదుట చేస్తున్న నిరసన దీక్ష పదవరోజు పాటల రూపంలో నిరసన తెలిపారు. నిరసన దీక్షకు తెలంగాణ రాష్ట్ర ప్రయివేట్ పాఠశాలల కన్వీనర్ యాదగిరి శేఖర్, జిల్లా ప్రయివేటు పాఠశాలల జిల్లా అధ్యక్షుడు దేవభూషణం, తెలంగాణ పీఆర్టీయు అధ్యక్షుడు శ్యామసుందర్, జైనూర్ మండల విద్యాధికారి జాధవ్ మధుకర్, చారిగం ప్రధానోపాధ్యాయులు, గాయకులు సుందిళ్ళ రమేష్, వాంకిడి ఉపాధ్యాయులు నవీన్, సునీల్ సంఘీభావం తెలిపి మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఎన్నికల ముందు సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన ప్రకారం ఉద్యోగుల ను క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేశారు.

తక్షణం ప్రభుత్వం స్పందించి బేషరతుగా సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని రెగ్యులర్ చేయాలన్నారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల జిల్లా గౌరవ అధ్యక్షులు మోహన్, ఉపాధ్యక్షురాలు నాగసుధ, ప్రధాన కార్యదర్శి తుకారం, సంఘం జిల్లా కోశాధికారి నగేష్ మీడియా ప్రతినిధి గేడేకార్ సంతోష్, దుర్గం సందీప్, అన్నపూర్ణ చైతన్య, కేజీబీవీ ప్రత్యేకాధికారులు అరుణ, రమాదేవి, నలంద, ఎంఐఎస్ ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, రాజేష్, వెంకటేష్, పీసీఆర్టీలు అన్నపూర్ణ, స్వప్న, పీటీఐ అధ్యక్షుడు సత్యనారాయణ, రమేష్, ప్రకాష్ తిరుపతి, శివరాం, ప్రసన్న, స్వప్న విజయ బాబు, వెంకటేష్, సుభాష్, సతీష్, పవన్ పాల్గొన్నారు.

అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకం కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ కె శ్రీదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఇంగ్లీష్-1, హిస్టరీ-1 కంప్యూటర్ సైన్స్-1, బోటనీ-1, కామర్స్-1 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, అర్హులైన అభ్యర్థులు ఈ నెల 27 సాయంత్రం నాలుగు గంటలలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు ఆయా సబ్జెక్టులలో పీజీలో 55 శాతం మార్కులు కలిగి ఉండాలని, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 50 శాతం మార్కులు కలిగి ఉండాలని తెలిపారు. పీహెచ్‌డీ, నెట్, సెట్ ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.

అలువెన్నులు తీసుకుంటూ స్థానికంగా ఉండని అధికారులు




కాసిపేట : కాసిపేట ఏజన్సీ మండలంలోని అధికారులు ఏజన్సీ అలువెన్సులు తీసుకుంటూ స్థానికంగా ఉండకుండా, సమయ పాలన పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, జవహర్ బాల్‌మంచ్ రాష్ట్ర కోఆర్డినేటర్ బీర్యారి ప్రవీణ్‌బాబు మండిపడ్డారు. గురువారం మండల కేంద్రంలోని కాసిపేట ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. అధికారులు స్థానికంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయాలన్నారు. గ్రామ పంచాయతీ భవనంలో ప్రైవేటు వ్యక్తిపై విద్యుత్ మీటర్ల అనుమతులు ఇవ్వడం సరైంది కాదని, ఎలాంటి అనుమతులు ఇవ్వడం పట్ల ఎంపీవో చూసుకోవాలని, వెంటనే దీనిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు తరాల ప్రణయ్ రాజ్ పాల్గొన్నారు.

ఉచిత కుట్టు మిషన్లకు దరఖాస్తులు

నవతెలంగాణ-నస్పూర్

తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా అందిస్తున్న ఉచిత కుట్టుమిషన్లకు మైనారిటీ మహిళలు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత గల మహిళలు ఈ నెల 31వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని, దరఖాస్తు ప్రతిని కలెక్టర్ కార్యాలయంలోని మొదటి అంతస్తులో గల ఎఫ్,-5 లోని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయంలో అందజేయాలని తెలిపారు.

ఓటు హక్కు తొలిగించేందుకు కుట్ర



నవతెలంగాణ-కాసిపేట

గిరిజనుడైన నాపై అగ్రవర్ణ కాంగ్రెస్ నాయకుడు నా ఓటు హక్కును తొలగించేందుకు కుట్ర చేస్తున్నారని మండలంలోని ధర్మారావుపేటకు చెందిన జాదవ్ గజానంద్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ధర్మారావుపేటకు చెందిన అగ్రవర్ణ కాంగ్రెస్ నాయకులు నా ఓటు హక్కును తీసివేయాలని నాపై కుట్రలు పన్నుతున్నారన్నారు. వీరికి తహసీల్దార్ కూడా సహకరిస్తున్నారని, నోటీసులు పంపుతూ వేధిస్తున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. ఓటు హక్కు తీసివేయాలని చూడడం సరికాదన్నారు. ప్రజాస్వామ్యంలో నాకు ఉన్న ఓటు హక్కును తొలిగిస్తామని చూడడం దారుణమన్నారు. ఇలాంటి చర్యలు మానుకోవాలన్నారు. వెంటనే అధికారులు తమ పద్ధతి మార్చుకోవాలని లేదంటే ఆందోళన బాట తప్పదన్నారు. అగ్రవర్ణ కాంగ్రెస్ నాయకుడి ఒత్తిడికి అధికారులు తలొగ్గవద్దని న్యాయం ప్రకారం నడవాలన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

నవతెలంగాణ-కాసిపేట



మండలంలోని పరిపేట గ్రామ శివారులో చెట్ల పొదల్లో రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్సు సీఐ రాజ్ కుమార్, టాస్క్‌ఫోర్స్ ఎస్సై లచ్చన్న ఆధ్వర్యంలో గురువారం దాడి జరిపారు. పేకాట ఆడుతున్న ముగ్గురు జూదరులను అదుపులోకి తీసుకొని వారి నుండి రూ.7,650 నగదు, పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నారు. మరో ఐదుగురు పరారైనట్లు తెలిపారు. పట్టుబడిన వారిలో సోమగూడెంకు చెందిన కనుకుల తిరుపతి, బుగ్గగూడెంకు చెందిన నవనందుల వెంకటేష్, తంగలపల్లికి చెందిన అక్కనపల్లి లక్ష్మీపతి ఉన్నారు. వరిపేటకు చెందిన పత్తిపాక ప్రవీణ్, బుగ్గగూడెంకు చెందిన గుండ్ల సంతోశ్, ఏదుల తిరుపతి, గుండా రాజేందర్, సోమగూడెంకు చెందిన సాయి పరారీలో ఉన్నారు. తదుపరి విచారణకై కాసిపేట పోలీసులకు అప్పగించారు.

విద్యకు, క్రీడలకు సమ ప్రాధాన్యమివ్వాలి



నవతెలంగాణ-నిర్మల్

విద్యార్థులు చదువుకు, క్రీడలకు సమ ప్రాధాన్యత ఇవ్వాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. గురువారం స్థానిక ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్వహించిన సీఎం కప్ పోటీల ముగింపు వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈనెల 16 వ తేదీ నుంచి 19 వరకు నిర్వహించిన వివిధ రకాల పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన క్రీడాకారులకు పతకాలను, కప్పులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడా పోటీల్లో విజయం సాధించకపోయినప్పటికీ, పోటీల్లో పాలుపంచుకోవడం కూడా గొప్ప విషయమన్నారు. ప్రతి విద్యార్థి క్రీడలను తమ జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలన్నారు. క్రీడల ద్వారా మానసిక శారీరక ప్రశాంతత కలుగుతుందన్నారు. క్రీడల్లో అందించే ధ్రువీకరణ పత్రాలు భవిష్యత్తులో ఉద్యోగ నియామకాల్లో ప్రాధాన్యత కలిగి ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఏసీఈజీ పద్మ, జిల్లా ఒలంపిక్స్ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రెటరీ శ్యాముల్, ఎస్‌జీఎఫ్ రవీందర్ గౌడ్, సెక్రటరీ విద్యార్థులు, వ్యాయామ ఉపాధ్యాయులు, అధికారులు, సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.

రాతపరీక్ష లేకుండా రెగ్యులర్ చేయాలి



నవతెలంగాణ-నిర్మల్ టౌన్

ఎటువంటి రాత పరీక్ష లేకుండా 2వ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని ఏఎన్ఎంలు డిమాండ్ చేశారు. జిల్లా వైద్యాధికారి కార్యాలయం ముందు గురువారం నిరసన చేపట్టారు. ఈ నిరసన గురువారం ఉదయం నుంచి శుక్రవారం సాయంత్రం వరకు దాదాపు 48 గంటలు కొనసాగుతుందన్నారు. రాష్ట్రంలో ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న 2వ ఏఎన్ఎంలు ఇప్పటికీ కాంట్రాక్టు పద్ధతిలోనే కొనసాగుతున్నారన్నారు. వారిలో కొందరు రిటైర్‌మెంట్ వయసుకు చేరువలో ఉన్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం ఎటువంటి రాతపరీక్షలు లేకుండా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

నవతెలంగాణ-ఉట్నూర్

మండలంలోని నాగపూర్ క్రాసింగ్ రోడ్డు సమీపంలో గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళా మృతి చెందింది. స్థానికుల వివరాల ప్రకారం.. కొంత మంది మహిళలు గురువారం నాగపూర్ గ్రామానికి పత్తి ఎరడానికి వెళ్ళారు. సాయంత్రం తిరుగు ప్రయాణంలో ఆటోలో ఇంటికి వెళ్తుండగా గుర్తు తెలియని కారు వీరి ఆటోను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఓ మహిళ అక్కడికి అక్కడే మృతి చెందగా, మిలిగిప వారికి గాయాలు కాగా చికిత్స కోసం ఉట్నూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

నవతెలంగాణ-లక్షెట్టిపేట

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ అన్నారు. మందమర్రిలోని సింగరేణి పాఠశాల మైదానంలో గురువారం శ్రీచైతన్య పాఠశాలల జోనల్ స్థాయి క్రీడా పోటీల ఘనంగా నిర్వహించారు. ఈ క్రీడా పోటీలలో లక్షెట్టిపేట బ్రాంచ్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలిచారు. కబడ్డీ, ఖోఖో, త్రోబాల్, 100, 400 మీటర్ల పరుగు పందెం పోటీలు నిర్వ హించగా మంచిర్యాల, బెల్లంపల్లి, మందమర్రి, లక్షెట్టిపేట, గోదావరిఖని, కాగజ్‌నగర్ పాఠశాలల జట్లు తలపడ్డాయి. జోనల్ పరిధిలోని శ్రీచైతన్య పాఠశాలల నుంచి వెయ్యి మంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు చేసిన నత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అందరినీ అలరించాయి. విజేతలను శ్రీచైతన్య విద్యా సంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య అభినందించారు..



పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించాలి

- సీఈఐఆర్ ద్వారా 28 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేత
- నెలవారి నేర సమీక్ష సమావేశంలో ఎస్పీ



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్‌ల వారిగా దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ గౌస్ ఆలం అన్నారు. గురువారం పట్టణంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని సమావేశ మందిరంలో ఎస్పీ గౌస్‌ఆలం నెలవారి నేర సమీక్ష సమావేశాన్ని జిల్లా పోలీసు అధికారుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గత సంవత్సర కాలంలో పెండింగ్‌లో ఉన్న కేసులను విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా కోర్టులలో చార్జ్‌షీట్ దాఖలు చేయాలని సూచించారు. జిల్లాలో నేరాల అదుపునకు నూతన పోలీసు సిబ్బందిని పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ పెట్రోలింగ్, గస్తీ, రాత్రి సమయాలలో బీట్ పద్ధతిని ఉపయోగిస్తూ, బ్లూకోర్ట్, డయల్ హండ్రెడ్ సిబ్బందిని వినియోగిస్తూ, ఆర్థిక నేరాలను కట్టడి చేయాలని సూచించారు. ముఖ్యంగా పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, గంజాయి, పోక్సో, గ్రేవ్, నాన్‌గ్రేవ్, మహిళల పట్ల జరుగు నేరాలపై పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు. కోర్టు డ్యూటీ అధికారులతో ప్రతి శనివారం సమావేశాన్ని ఏర్పాటు చేసి కోర్టులలో జరిగే విచారణ పద్ధతిని, కేసుల ప్రస్తుత స్థితిగతులను పర్యవేక్షించాలని సూచించారు. రాత్రి సమయాలలో గస్తీ నిర్వహిస్తున్న సమయంలో అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తులను విచారించి, ఫింగర్ ప్రింట్ యంత్రాల ద్వారా పరిశీలించాలని సూచించారు. గ్రామాల వారిగా మాదకద్రవ్యాలపై అవగాహన కల్పిస్తూ, రైతులను గంజాయి దళారులు చేసే మోసాలపై వివరించాలని, యువతకు గంజాయి వల్ల కలిగే అనర్థాలపై చైతన్యపరచాలని సూచించారు. మత్తు పదార్థాలు బారిన పడకుండా పట్టణాలలో కళాశాలలో, విద్య ప్రాంగణాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, యువతను మత్తు పదార్థాలు బారిన పడకుండా చూడాలన్నారు.

పీపీలకు సన్మానం...

ఈ నెలలో జిల్లాలో సంభవించిన మూడు కేసులలో నేరస్తులకు జీవితకాల శిక్ష పడటంలో కీలక పాత్ర పోషించిన పీపీలు సంజయ్ వైరాగరే, మేకల మధుకర్‌లను జిల్లా ఎస్పీ స్వయంగా అధికారుల సమక్షంలో శాలువాతో సత్కరించి, బహుమతి ప్రధానం చేశారు. అదేవిధంగా ఈ కేసులలో సాక్షులను ప్రవేశపెట్టడంలో ప్రతిభ కనబరిచిన కోర్టు లైజన్ అధికారి ఎం.గంగాసింగ్, కోర్టు డ్యూటీ అధికారులు ఎంఏ జమీర్, రవీందర్‌లను శాలువాతో సత్కరించి నగదు బహుమతి ప్రధానం చేసి అభినందించారు. కోర్టు డ్యూటీ అధికారులు తమకు కేటాయించిన విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి నగదు రివార్డులను అందిస్తూ ప్రోత్సహిస్తామని తెలియజేశారు. అనంతరం సీఈఐఆర్ ద్వారా జిల్లా వ్యాప్తంగా పలు సందర్భాలలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులకు 28 మొబైల్ ఫోన్‌లను తిరిగి అందజేశారు. మొబైల్ ఫోన్లను అందుకున్న వారు పోలీస్ స్టేషన్‌ల వారిగా ఇచ్చోడ-8, నేరడిగొండ-7, ఆదిలాబాద్ వన్‌టౌన్-2, మావల-4, ఆదిలాబాద్ రూరల్-1, ఇంద్రవెల్లి-3, ఉట్నూర్-2. జిల్లాలో నమోదైన కేసుల ప్రస్తుత స్థితిగతులు తదితర అంశాలపై జిల్లా పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్.జీవన్‌రెడ్డి, సీహెచ్ నాగేందర్, సీఐలు, రిజర్వ్ ఇన్స్‌పెక్టర్లు, ఎస్సైలు, డీసీఆర్బీ, ఫింగర్ ప్రింట్, ఐటీ సెల్, సైబర్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.







గత పాలకుల వల్లే నియోజకవర్గం వెనుకబడింది

- అభివృద్ధికి నిధులు ఇవ్వండి
- శాసనసభలో గళం విప్పిన ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



నవతెలంగాణ-భైంసా

పది సంవత్సరాల కాలంలో గత పాలకుల నిర్లక్ష్య వైఖరి మూలంగా ముధోల్ నియోజకవర్గం ఎంతో వెనుకబడిందని అభివృద్ధికి నిధులు ఇవ్వాలని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ శాసనసభలో తన గళాన్ని వినిపించారు. ఒక్కో సమస్యను విన్నవిస్తూ నియోజకవర్గం వెనుకబడడానికి కారణాలేమిటో అసెంబ్లీ సాక్షిగా వినిపించారు. 6000 ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యంగా బ్రహ్మేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్‌ను రూ.80కోట్లతో నిర్మిస్తే, పాలకుల నిర్లక్ష్యంతో ట్రాన్స్‌పార్మర్లు, పరికరాలు దొంగలు దోచుకెళ్లారని, సాగునీరు అందక ఆ ప్రాంత రైతులు వెనుకబడుతున్నారన్నారు. తక్షణమే వీటికి నిధులు ఇవ్వాలని కోరారు. గడ్డెన్న వాగు ప్రాజెక్టు లక్ష్యం 14000 ఎకరాలకు సాగునీరు కాగా, సీసీ లైనింగ్ పూర్తి చేయకపోవడంతో కేవలం 5000 ఎకరాలకు మాత్రమే సాగునీరు అందుతుందని, రూ.50 కోట్ల నిధులు ఇచ్చి, సీసీ లైనింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. ముధోల్ నియోజకవర్గ కేంద్రంలో వ్యవసాయ పరిశోధన కేంద్రానికి 60 ఎకరాల భూమి ఉందని, వ్యవసాయ కళాశాలను ఏర్పాటు చేయాలని సూచించారు. భైంసా ఏరియా ఆస్పత్రికి అప్ గ్రేడ్ చేయాలని అసెంబ్లీలో ప్రస్తవించారు. 100 పడకల నుంచి 150 పడకల ఆస్పత్రిగా మారిస్తే ఇక్కడి ప్రాంత పేద ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందుతాయన్నారు. ఎమ్మెల్యే ప్రస్తవించిన వాటిపై సంబంధిత శాఖ మంత్రులు సానుకూలంగా స్పందించారు.

కోర్టును సందర్శించిన విజేత విద్యార్థులు

నవతెలంగాణ-ఖానాపూర్

ఖానాపూర్ కోర్టును గురువారం విజేత పాఠశాల విద్యార్థులు ఎడ్యుకేషన్ ఫీల్డ్ ట్రిప్‌లో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఖానాపూర్ కోర్టు జడ్జి జితిన్ కుమార్‌ను కోర్టులో కలిసి, కోర్టులో జరిగే జడ్జిమెంట్ ప్రాసెస్ గురించి విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు న్యాయ వ్యవస్థకు సంబంధించి అడిగిన పిల్, రిట్, చిల్డ్రన్ ప్రొటెక్షన్, ఉమెన్ ప్రొటెక్షన్, కోర్టులలోనీ పలు రకాలు తదితర ప్రశ్నలకు జడ్జి జితిన్ కుమార్ ఎంతో ఓపికగా విద్యార్థులకు సమాధానాలు చెప్పారు. న్యాయ వ్యవస్థకు సంబంధించిన పలు విషయాలను వివరించారు. అనంతరం పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు జడ్జిను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మంత్ర రాజం సురేష్, వెంకట్ మహేంద్ర, కిషోర్ నాయక్, బాశెట్టి శివ, వెంకటేష్, వెంకట రమణ, విజేత పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు రాజేష్, సుధాకర్, సుష్మిత, ప్రవళిక, విద్యార్థులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పతనానికి పోడు రైతుల ఉసురే కారణం

నవతెలంగాణ-కాగజ్‌నగర్



సిర్పూరు నియోజకవర్గంలోని పోడు రైతుల ఉసురు తాకినందునే రాష్ట్రంలో బీఆర్ఎస్ పతనమైందని డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు అసెంబ్లీలో మండిపడ్డారు. గురువారం అటవీ-రెవెన్యూ శాఖల మధ్య ఉన్న వివాదాస్పద భూముల అంశంపై ఆయన అసెంబ్లీలో మాట్లాడారు. నియోజకవర్గంలోని పెంచికల్‌పేట మండలం కొండపల్లిలో మాజీ ఎమ్మెల్యే పాల్వాయి రాజ్యలక్ష్మి హయాంలో 2002-04 మధ్యకాలంలో 119 సర్వే నెంబర్‌లోని 2 ఎకరాల అసైన్డ్ భూమికి పట్టాలిచ్చారని, 2014 వరకు రైతులు ఆ భూములను ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగు చేసుకొని జీవనం సాగించారని ఆయన తెలిపారు. తర్వాత వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ పోడు రైతుల నుండి భూములను లాక్కొని అటవీ అధికారుల ద్వారా మొక్కలు నాటించారని, దీనిని ప్రశ్నించిన తనపై మరియు 60 మంది రైతులపై ఒకే సమయంలో రెండు హత్యాయత్నాల కేసులు పెట్టి 40 రోజులు జైలులో పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోడు రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేస్తూ, ఈ రైతుల పట్ల అత్యాత్సాహం ప్రదర్శిస్తున్న అటవీ అధికారుల మీద సీఎం రేవంత్‌రెడ్డి, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రైతుల సమస్యల పరిష్కరంలో తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ ఆరోపించారు. రైతుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను నిరసిస్తూ గురువారం బీజేపీ ఎమ్మెల్యేలు పాయల శంకర్, రామారావ్ పటేల్, పాల్వాయి హరీష్‌బాబు ఎడ్లపై అసెంబ్లీకి వచ్చారు. ఇక్కడ ప్లకార్డులు ప్రదర్శిస్తు, ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. రైతులకు న్యాయం చేయాలని, ఇచ్చిన హామీలను అమలు చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల శంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలం అవుతున్న నేటి రైతు సమస్యలు సమస్యలుగానే ఉన్నాయన్నారు. ఈ సమస్యలపై అసెంబ్లీలో చర్చ జరగాలని డిమాండ్ చేశారు. పంట బీమా, రైతు భరోసా పథకాలు అమలుకు నోచుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయకుండా కాలయాపన చేస్తుందని ఆరోపించారు. కొంత మందికి వేసి, మిగిత వారిని విస్మరించిందన్నారు. రైతుల సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించే వరకు బీజేపీ తరపున ఉద్యమిస్తామని స్పష్టం చేశారు.

నేడు కిక్ బాక్సింగ్ పోటీలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో ఈనెల 20న జిల్లాస్థాయి టైక్వాండో, ఉషూ, కిక్ బాక్సింగ్ జిల్లాస్థాయి ఎంపిక పోటీలు జరగనున్నట్టు డీవైఎస్ఓ వెంకటేశ్వర్లు, తైక్వాండో సెక్రటరీ అన్నారపు వీరేశ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండల స్థాయి పోటీలో అండర్-14, 18 ముగించుకున్న వారు శుక్రవారం ఉదయం 9:30 గంటలకు జిల్లా మైదానంలోకి రావాలని సూచించారు.